http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 13 ఏప్రిల్ 2026

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# విస్తరిస్తున్న ప్రచండ వేసవి



- ముందే వస్తోంది.. నెమ్మదిగా వెళ్తోంది
- గత 60 ఏళ్లలో వేసవికాలం నిడివి 30 రోజులు పెరిగింది
- కొన్ని నగరాల్లో మరింత ఎక్కువగా పెరుగుతోంది
- బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయ తాజా పరిశోధనలో వెల్లడి

హైదరాబాద్

వేసవి వేడి తీవ్రత పెరగటమే కాదు.. వేసవికాలం కూడా ఏటేటా పెరుగుతోంది. మాడు పగిలే ఎండల రోజులు ఏటేటా ముందుగానే ప్రారంభమై, ఆలస్యంగా ముగుస్తూ, మరింత తీవ్రంగా మారుతున్నాయి. వేసవి రోజుల సంఖ్య 1960 నాటి కంటే 2023 మధ్యలో సుమారు 30 రోజులు పెరి గిందని కెనడాలోని బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా పరిశోధనలో వెల్లడైంది. భూమధ్య రేఖ కు దగ్గరి దేశాల్లో 6 దశాబ్దాల క్రితంతో పోలిస్తే వేసవి కాలాలు ముందుగానే కాక మరింత ఆకస్మికంగా వస్తున్నాయని, ఎక్కువ కాలం కొనసాగుతున్నాయని, వేడితీవ్రత ఏటేటా మరింత పెరుగుతోందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. వాతావరణంలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకోవటం వల్ల ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా మారే శారీరక సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తోంది. ఈ తాజా అధ్యయనం వివరాలు 'ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. వేసవి రోజుల సంఖ్య తొలుత భూమిపై పెరిగాయి. ఆ తర్వాత సముద్రంలోనూ - మిగతా3లో



## దేశంలో ఒక తుక్డే-తుక్డే గ్యాంగ్ ఉంది

- సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ బెదిరిస్తోంది
- తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఉత్తర బంగాల్‌ను నిర్లక్ష్యం చేసి మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శ
- వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు

## బిల్లుకు మద్దతితివ్వకుంటే

# చరిత్రహీనులు

- పార్లమెంటులో మహిళా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతివ్వాలి
- మహిళా రిజర్వేషన్ బిల్లుతో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకం
- మహిళల ప్రాతినిథ్యం పెరగాల్సిందే
- కేంద్ర మంత్రి బండి సంజయ్



## బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత
- ఏప్రిల్ 13 తర్వాత ప్రక్రియ ప్రారంభం
- జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా వ్యాఖ్యలు






## అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం

- ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్లు
- అమర్‌నాథ్ వార్షిక యాత్ర వివరాలను వెల్లడించిన జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్

# అటకెక్కిన 'రింగు'

- ఎన్‌హెచ్‌ఏఐ కీలక నిర్ణయం!
- ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగానికి దక్కని ఆమోదం
- ఆర్థిక సంవత్సరం ముగిసిపోవటంతో ఇప్పట్లో అనుమతి కష్టమే
- టెండర్ల రద్దు యోచనలో ఎన్‌హెచ్‌ఏఐ



హైదరాబాద్

గేమ్ ఛేంజర్ అంటూ ట్రిపుల్ ఆర్ (రీజినల్ రింగురోడ్డు) విషయంలో అదిగో ఇదిగో అంటూ ఊరించి ప్రస్తుతానికి ఆ ప్రాజెక్టును కేంద్రం అటకెక్కించింది. దాదాపు ఏడాది క్రితమే ప్రాజెక్టు కోసం టెండర్లు పిలిచిన కేంద్ర ప్రభుత్వం, 2025--26 ఆర్థిక సంవత్సరంలో దానికి ఆమోదం తెలపలేదు. ఆర్థిక సంవత్సరం ముగిసిపోవటంతో ఏకంగా ఆ టెండర్లనే రద్దు చేసుకునే దిశగా యోచిస్తోంది. కొత్త ఆర్థిక సంవత్సరం ఇప్పుడు మొదలైనందున, ఈ ఏడాది కాలం సమయం ఉంది. దీంతో ప్రాజెక్టును పక్కన పెట్టేసినట్టుగానే తెలుస్తోంది. ప్రస్తుతానికి టెండర్లు తెరిచే గడువును మరో రెండు నెలలకు పొడిగించింది. ఆ తర్వాత రద్దు చేసి నవంబరు నాటికి కొత్త టెండర్లు - మిగతా3లో

## వచ్చే ఏడాది పాదయాత్ర చేస్తా

- బీఆర్ఎస్‌ను మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే ప్రతిపాదన ఉంది
- ఈ విషయంలో అధినేతదే తుది నిర్ణయం
- మంచిర్యాలలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్



మంచిర్యాల

వచ్చే ఏడాది ప్రజాసమస్యలపై పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెుప్పారు. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేుస్తామని, గత ఎన్నికల్లో సిట్టింగ్‌లను మాుర్చిన చాలా చోట్ల గెలిచామన్నారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఇంట్లో మీడియాుతో కేటీఆర్ ప్రత్యేకంగా మాట్లాడారు. విలేకరుులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇుచ్చారు. కవిత పార్టీ ఏర్పాటుపై స్పందిస్తూ.. ఏ ఇంట్లోనైనా కన్నవారిని ఎవరూ ఇబ్బంది పెట్టేలా ప్రవర్తించకూడదని, ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉందన్నారు. అయితే వ్యక్తిగత - మిగతా3లో



## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరు

- అరుణాచల్‌ప్రదేశ్ అంశంలో చైనా తీరుపై భారత్ ఫైర్
- అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడంపై భారత్ మండిపాటు
- చైనా చర్యలను తీవ్రంగా ఖండించిన భారత్ అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే: కేంద్రం

## మహిళా రిజర్వేషన్‌ను అమలుచేసే టైం వచ్చింది



- లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధాని లేఖ
- మహిళా రిజర్వేషన్ చట్టంపై ప్రధాని మోదీ లేఖ
- మహిళా రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి ఎంపీలంతా ఏకం కావాలని పిలుపు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు బీజేపీ త్రీ లైన్ విప్

## మహిళల రిజర్వేషన్ అమలుకు కేంద్రం తొందరపాటు

- రాజకీయ లబ్ధి కోసమే: ప్రధానికి ఖర్గే లేఖ
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడంపై ఖర్గే కీలక వ్యాఖ్యలు
- రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు ప్రభుత్వం తొందరపెడుతోందని ఆరోపణలు
- ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి లెటర్



# దేశంలో ఒక తుక్డే-తుక్డే గ్యాంగ్ ఉంది

తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఉత్తర బంగాల్ అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అదే క్రమంలో మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల కనీస అవసరాలను విస్మరించి, బుజ్జగింపు రాజకీయాల్లో బిజీగా ఉందన్నారు. ఈశాన్య భారతాన్ని దేశాన్ని కలిపే వ్యూహాత్మకమైన సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' ముఠా బెదిరిస్తోందన్నారు. అలాంటి వారికి ఎవీజ తన బుజ్జగింపు రాజకీయాల కోసం వీధుల్లో నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇచ్చిందని ప్రధాని ఆరోపించారు. ఉత్తర బంగాల్ నగరమైన సిలిగుఢిలోని కవాఖాలి మైదానంలో జరిగిన ఎన్నికల సభలో ప్రసంగించారు. ఈశాన్య ప్రాంతానికి ముఖద్వారంగా నిలిచే ఈ కారిడార్‌ను భారీ ఎత్తున అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

"దేశంలో ఒక 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ ఉంది. అది సిలిగుఢి కారిడార్‌ను దేశం నుంచి విడదీస్తామని బెదిరిస్తోంది. వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు. బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే ఎవీజ, అటువంటి వ్యక్తులకు వీధుల నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇస్తోంది. అదే ఎవీజ యొక్క నిజస్వరూపం. బీజేపీ దృష్టిలో సిలిగుఢి కారిడార్ అనేది దేశం, భద్రత, సమృద్ధికి సంబంధించిన ఒక కీలక మార్గం. ఈ ప్రాజెక్టు బంగాల్, సిక్కింలో రవాణా అనుసంధానాన్ని, వాణిజ్యాన్ని, పర్యాటకాన్ని



భారీగా పెంపొందిస్తుంది. అయితే, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి ప్రాజెక్టుకు ఎవీజ అడ్డుపడుతోంది. ఉత్తర బంగాల్ పట్ల చూపుతున్న వివక్షకు ఎవీజ ప్రభుత్వ బడ్జెట్ ఒక నిదర్శనం. ఈ క్రూరమైన ప్రభుత్వం మదర్సాల కోసం సుమారు రూ. 6,000 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. కానీ ఉత్తర బంగాల్‌లోని ఇంత విశాలమైన ప్రాంతం అభివృద్ధికి మాత్రం తగినంత బడ్జెట్‌ను కేటాయించడం లేదు. ఎవీజ పగలు, రాత్రి తేడా లేకుండా తన సొంత ప్రత్యేక ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకోవడంలోనే నిమగ్నమై ఉంది. ఉత్తర బంగాల్‌లోని అనేక జిల్లాల్లో భారీ వర్షాల బీభత్సంతో అంతటా అల్లకల్లోలం నెలకొంది. ఆ సమయంలో ఈ ఎవీజ ప్రభుత్వం కోల్‌కతాలో సంబరాలు చేసుకుంటోంది. ఎవీజ అనేది ఉత్తర బంగాల్ వ్యతిరేక పార్టీ."

15 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేసిందని, కేంద్ర పథకాల అమలును అడ్డుకుందని ప్రధాని మోదీ ఆరోపించారు. దీని ఫలితంగా 25 శాతంలోపు పనులు మాత్రమే పూర్తయ్యాయని చెప్పారు. ఎవీజ గిరిజన, మహిళా, యువజన వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. ఈ క్రమంలోనే 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వానికి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన మోదీ, బంగాల్ రెట్టింపు వేగంతో అభివృద్ధిని సాధిస్తుందని చెప్పారు. బంగాల్ ప్రజల్లో తాను గమనిస్తున్న ఉత్సాహాన్ని బట్టి చూస్తే రాబోయే ఎన్నికల్లో ఎవీజ ఓటమి ఖాయమని తనకు నమ్మకం కలిగిందన్నారు.

"బంగాల్‌లోని వివిధ ప్రాంతాలను సందర్శించాను. అక్కడ యువత, తల్లులు, సోదరీమణులు, వృద్ధులు, గ్రామస్థుల్లో నేను చూసిన ఉత్సాహం, శక్తి, ఆవేశం నిజంగా అద్భుతం. ప్రజలు ఎన్నో కష్టాలను ఎదుర్కొని, మైళ్లు తరబడి నడిచి అక్కడికి వచ్చారు. బంగాల్ ఇప్పుడు మార్పు కోసం దృఢంగా నిశ్చయించుకుంది. ఈసారి ఎవీజ అధికారం కోల్పోవడం ఖాయం. మే 4వ తేదీ తర్వాత, బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది. అప్పుడు గత 15 ఏళ్లలో గడిపిన ప్రతి క్షణానికి మీరు లెక్క చెప్పాల్సి ఉంటుంది. ప్రతి పైసాకు మీరు జవాబుదారీగా ఉండాలి." అని ప్రధాని మోదీ అన్నారు. బంగాల్?లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికల జరగనున్నాయి. ఏప్రిల్ 23న మొదటి దశ, ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ జరగనుంది. కాగా, మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం

దక్షిణ కశ్మీర్‌లోని పవిత్ర హిందూ క్షేత్రం అమర్‌నాథ్ యాత్ర 2026కు సంబంధించి తేదీలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ ఏడాది యాత్ర జూలై 3 నుంచి ప్రారంభమై, మొత్తం 57 రోజుల పాటు కొనసాగి ఆగస్టు 28న రక్షా బంధన్ సందర్భంగా ముగియనుంది. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆయన శ్రీ అమర్‌నాథ్‌జీ శ్రైన్ బోర్డు (ఎసాఇూదీ) చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

**ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా**

యాత్ర ప్రారంభానికి ముందు జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా జూన్ 29న తొలి పూజ (ప్రథమ పూజ) నిర్వహించనున్నారు. ఈ పూజతో యాత్రకు శుభారంభం అవుతుంది. ప్రతీ ఏడాది లాగే ఈసారి కూడా దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉంది. యాత్రలో పాల్గొనాలనుకునే భక్తుల కోసం ఏప్రిల్ 15 నుంచి ముందస్తు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇది ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంటుంది.

**ప్రతి యాత్రికుడికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 550కి పైగా బ్యాంక్ శాఖల్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యెస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఈ ప్రక్రియలో భాగస్వామ్యం అవుతున్నాయి. అదేవిధంగా అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. యాత్రలో పాల్గొనే భక్తులకు వయోపరిమితులు కూడా విధించారు. 13 సంవత్సరాల లోపు పిల్లలు, 70 సంవత్సరాల పైబడిన వృద్ధులకు యాత్రలో పాల్గొనే అనుమతి లేదు. భక్తుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ప్రతి యాత్రికుడికి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. అమర్‌నాథ్ యాత్ర రెండు ప్రధాన మార్గాల ద్వారా కొనసాగుతుంది. అనంతనాగ్ జిల్లాలోని నున్వాన్--పహల్గాం మార్గం సంప్రదాయ మార్గంగా పరిగణించబడుతుంది. ఇది సుమారు 48 కిలోమీటర్ల పొడవు కలిగి ఉంటుంది. మరోవైపు గందర్‌బల్ జిల్లాలోని బాల్టాల్ మార్గం సుమారు 14 కిలోమీటర్ల మాత్రమే ఉన్నప్పటికీ, ఇది కొంచెం కఠినమైన మార్గంగా భావిస్తారు.



భక్తులు తమ సామర్థ్యాన్ని బట్టి ఈ రెండు మార్గాల్లో ఏదైనా ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

యాత్రను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడంతో పాటు వైద్య సదుపాయాలు, రవాణా, నివాస ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టింది. గత కొన్నేళ్లుగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (దీ=ా) ద్వారా పహల్గాం, బాల్టాల్ మార్గాలను మెరుగుపరిచారు. రహదారులను విస్తరించి, పక్కాగా నిర్మించడం వల్ల యాత్రికులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారింది. ఈసారి యాత్రలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. శ్రీనగర్, జమ్మూ ప్రాంతాల్లో బాబా బర్ఫానిగా ప్రసిద్ధి చెందిన అమర్‌నాథ్ స్వామికి అంకితంగా లేజర్, సౌండ్ షోలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా జమ్మూ-కాశ్మీర్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇక భక్తుల భద్రత కోసం బీమా పరిమితిని కూడా పెంచారు. యాత్రికులు, సేవా సిబ్బంది, అధికారులు, పూజారులు, తాత్కాలిక కార్మికులకు ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు అధికారులు తెలిపారు. ఇది యాత్రలో పాల్గొనే వారందరికీ అదనపు భరోసా కల్పించనుంది.

ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు పాల్గొనే అమర్‌నాథ్ యాత్ర దేశంలోనే అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక యాత్రలలో ఒకటిగా గుర్తింపు పొందింది. 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ గుహలో సహజంగా ఏర్పడే మంచు శివలింగాన్ని దర్శించుకోవడం కోసం భక్తులు కష్టసాధ్యమైన ప్రయాణాన్ని చేపడతారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన యాత్ర అనుభవాన్ని అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఏప్రిల్ 15 నుంచి ప్రారంభమయ్యే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొని, ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులు భక్తులకు సూచిస్తున్నారు.

# మహిళల రిజర్వేషన్ అమలుకు కేంద్రం తొందరపాటు

కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు చేయడానికి మోదీ సర్కార్ యత్నిస్తోందని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు కేంద్రం తొందరపెడుతోందన్న భావనను బలపరుస్తోందని విమర్శించారు. ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఖర్గే లేఖ రాశారు. "ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి సంబంధించిన మీ ( మోదీ) లేఖ నాకు అందింది. నారీ శక్తి వందన్ అధినియం-2023ని పార్లమెంట్ 2023 సెప్టెంబర్‌లో ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కీలకమైన చట్టం తక్షణమే అమలులోకి రావాలని నేను అప్పుడే డిమాండ్ చేశాను. ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయడానికి విస్తృత ఏకాభిప్రాయం ఉందని మీరు (మోదీ) లేఖలో పేర్కొన్నారు. అయినప్పటికీ దాన్ని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదు. " అని ఖర్గే పేర్కొన్నారు. కాగా, ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు ప్రధాని మోదీ ఇటీవలే లేఖ రాశారు. ఆ లేఖకు తాజాగా ఖర్గే బదులిచ్చారు. "నారీ శక్తి వందన్ అధినియం పార్లమెంట్‌లో ఆమోదం పొంది 30 నెలలు గడిచింది. ఇప్పుడు మమ్మల్ని పరిగణలోకి తీసుకోకుండానే ఈ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన ఎటువంటి వివరాలను వెల్లడించకుండానే, మళ్లీ మా సహకారాన్ని కోరుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలకు



సంబంధించిన వివరాలు లేకుండా ఈ చరిత్రాత్మక చట్టంపై ఎటువంటి ప్రయోజనకరమైన చర్చ జరపడం అసాధ్యం. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపిందని మోదీ లేఖలో పేర్కొన్నారు. అయితే ఇదంతా అబద్ధం. ఎందుకంటే బంగాల్ ఎన్నికలు 2026 ఏప్రిల్ 29న ముగుస్తాయి. అవి ముగిసిన తర్వాత ప్రతిపాదిత రాజ్యాంగ సవరణలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రభుత్వాన్ని కోరాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్లమెంట్ స్పెషల్ సెషన్ ఏర్పాటు చేయడాన్ని మహిళలకు నిజమైన సాధికారత కల్పించడం కంటే రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం చట్టం అమలును తొందరపెడుతోందన్న నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది"

**'అన్ని పార్టీలు, రాష్ట్రాలకు తమ గొంతుకను వినిపించే ఛాన్స్ ఇవ్వాలి'**

నోట్ల రద్దు, జీఎస్టీ, జనాభా లెక్కలు, ఆర్థిక సంఘం సిఫార్సుల అమలు, పన్నులు వంటి ప్రజా ప్రాముఖ్యత గల విషయాలలో ప్రభుత్వ గత పనితీరు ఏమాత్రం నమ్మకాన్ని కలిగించడం లేదని ఖర్గే ఆరోపించారు. ప్రణాళికలో ఉన్న రాజ్యాంగ సవరణలు కేంద్రం, రాష్ట్రాలు రెండింటినీ ప్రభావితం చేస్తాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎంత చిన్న సవరణ అయినా సరే అన్ని పార్టీలు, రాష్ట్రాలు తమ వాణిని వినిపించడం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఈ ప్రత్యేక సమావేశం దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, అందరినీ కలుపుకొని ముందుకు సాగడానికి ఉద్దేశించినదని మోదీ లేఖలో పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. అయితే నారీ శక్తి వందన్ అధినియమ్- 2023 సవరణతో ముడిపడి ఉన్న నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించడానికి ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని తాను సూచిస్తున్నానని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ చట్టం పేరుతో నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని కాంగ్రెస్ కొద్ది రోజుల క్రితం ఆరోపించింది. అంతేకాకుండా ఆ చట్టానికి అనుసంధానంగా ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమని మండిపడింది. దీనివల్ల తీవ్ర పరిణామాలు సంభవించవచ్చని విమర్శించింది.

'విపక్షాల అభ్యర్థనను ఖర్గే లేఖలో పునరుద్ఘాటించారు'

మరోవైపు, ప్రధాని మోదీకి మల్లికార్జున ఖర్గే రాసిన లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేశారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్. తమిళనాడు, బంగాల్‌లలో ఎన్నికల ప్రచారం మధ్యలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రధాని మోదీకి లేఖ రాశారని పేర్కొన్నారు. 2026 ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల అభ్యర్థనను ఖర్గే పునరుద్ఘాటించారని రమేశ్ తన పోస్ట్‌లో వెల్లడించారు.

## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరు



అరుణాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడంపై భారత్ తీవ్రంగా మండిపడింది. చైనా చేస్తున్న ఈ తరహా ప్రయత్నాలను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది. భారత భూభాగంలోని ప్రాంతాలకు కల్పిత పేర్లు పెట్టడం ద్వారా చైనా సృష్టిస్తున్న అబద్ధపు కథనాలు ఏమాత్రం చెల్లవని పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పునరుద్ఘాటించారు. భవిష్యత్తులోనూ భారత్‌లో భాగంగానే ఉంటుందని చెప్పారు. పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలను మార్చలేరని స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు ఈ చర్యలు అడ్డంకిగా మారుతున్నాయని జైస్వాల్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యలు భారత్-చైనా సంబంధాల్లో ప్రతికూలతను నింపుతాయని పేర్కొన్నారు. పరస్పర అవగాహనను పెంపొందించుకునే ప్రయత్నాలను దెబ్బతీసే పనులకు చైనా స్వస్తి పలకాలని రణధీర్ జైశ్వాల్ హితవు పలికారు. ఇదిలా ఉండగా, ఇండియా-చైనా సంబంధాలు 2020లో తూర్పు లద్దాఖ్ సరిహద్దు ఉద్రిక్తతల తర్వాత తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆ ఘటనల అనంతరం ఇరు దేశాలు సంబంధాలను పునరుద్ధరించేందుకు ఇరు పక్షాలు అనేక చర్యలు చేపట్టాయి. అయితే ఈ తరహా పరిణామాలు మళ్లీ ఉద్రిక్తతలను పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంటూ తన హక్కు ఉందని చైనా వాదిస్తోంది. ఈ ప్రాంతాన్ని జాంగ్నాన్‌గా పిలుస్తోంది. కానీ భారత్ మాత్రం ఈ వాదనలను పూర్తిగా తిరస్కరిస్తోంది.

## బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

బిహార్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఇటీవల రాజ్యసభ సభ్యత్వాన్ని స్వీకరించి, శాసన మండలికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో బీజేపీ, జేడీయూ నాయకులు ఆయనతో క్రమం తప్పకుండా సమావేశమవుతూ, భవిష్యత్ వ్యూహాలను రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా పేర్కొన్నారు. అయితే ఆ ప్రక్రియ ఏప్రిల్ 13 తర్వాత ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఆదివారం, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్‌ను కలిసిన అనంతరం సంజయ్ ఝా విలేకరులతో మాట్లాడారు. "బీజేపీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడేందుకు వీలుగా, నీతీశ్ ముఖ్యమంత్రి త్వరలో పదవి నుంచి వైదొలుగుతారని భావిస్తున్నాం. ఈ ప్రక్రియ ఏప్రిల్ 13 తర్వాత ప్రారంభమవుతుందని నేను భావిస్తున్నా" అయితే, సంజయ్ ఝా వెంట ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ, జేడీయూ సీనియర్ నేత, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి విజయ్ కుమార్ చౌదరి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ చౌదరి విలేకరులతో మాట్లాడారు. బీజేపీ సిఫార్సు మేరకు ఎన్?డీఏ శాసనసభ్యులు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని తెలిపారు. "కొత్త ప్రభుత్వం ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించాల్సి ఉంది. ఈ విషయాల్లో వారికి ఒక నిర్దిష్ట ప్రక్రియ ఉంటుంది. వారు తమ ప్రణాళికతో ముందుకు వచ్చిన తర్వాత, తదుపరి చర్యలు జరుగుతాయి. బిహార్‌లో మొదటి సారిగా బీజేపీ ముఖ్యమంత్రి పదవిని పొందేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆ అభ్యర్థిని మాత్రం కేంద్ర నాయకత్వమే ఎంపిక చేస్తుంది. అనంతరం ఎన్‌డీఏ శాసనసభ పక్షం ఆ పేరును ఆమోదిస్తుంది" అని విజయ్ కుమార్ చౌధరీ పేర్కొన్నారు.

**బిహార్ తదుపరి సీఎం ఎవరు**

ఇదిలా ఉండగా, బిహార్‌లో తొలిసారి బీజేపీ సర్కార్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. చాలా కాలంగా సీఎం పదవిలో కొనసాగిన నీతీశ్‌కుమార్ రాజ్యసభకు వెళ్లడంతో కమలం పార్టీకి మార్గం సుగమమైంది. దీంతో బీజేపీ నుంచి ముఖ్యమంత్రి పదవి ఎవరు చేపడతారనే విషయం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే, సీఎం రేసులో బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్, ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హా పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అయితే, ఉప ముఖ్యమంత్రిగా నీతీశ్? కుమారుడు, నిశాంత్ కుమార్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**ఉప ముఖ్యమంత్రిగా నిశాంత్ కుమార్!**

ఇటీవల నీతీశ్? కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్?? కూడా జేడీయూ పార్టీలో చేరారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి లలన్ సింగ్, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ చౌదరి, సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ సభ్యుడిగా జేడీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నానని పార్టీలో చేరిన అనంతరం నిశాంత్ చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే పార్టీ లక్ష్యమన్నారు. తన తండ్రి నీతీశ్ రాజ్యసభకు వెళ్లడం ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమని, దానిని తాను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. అయితే, ఇప్పటి వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న నిశాంత్, నీతీశ్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన కొన్ని రోజుల తర్వాత రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఇక తదుపరి బిహార్? ముఖ్యమంత్రి ఎవరనేది వేచి చూడాలి.

## మహిళా రిజర్వేషన్‌ను అమలుచేసే టైం వచ్చింది

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని దాని నిజమైన స్ఫూర్తితో అమలుచేసే సమయం వచ్చిందంటూ లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ లేఖ రాశారు. 2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ కోటా అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ చట్టం (నారీ శక్తి వందన్ అధినియం)తో ముడిపడిన సవరణ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా ఏకం కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. విస్తృతమైన చర్చల తర్వాతే ఈ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తేవాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

**ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చారిత్రక చర్చ**

"2029 నుంచి మహిళా రిజర్వేషన్ చట్టం అమల్లోకి వస్తే భారత ప్రజాస్వామిక సంస్థలకు కొత్త బలం లభిస్తుంది. వాటిపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. ప్రభుత్వాల పాలనలో ప్రజా భాగస్వామ్యం, ప్రాతినిధ్యం మరింత పెరుగుతుంది. దీనిపై ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చారిత్రక చర్చ మొదలుకానుంది. ఇందులో అన్ని పార్టీల ఎంపీలు భాగం కావాలి. కలిసికట్టుగా ముందుకు సాగేందుకు, అందరినీ మనతో కలుపుకు పోయేందుకు పార్లమెంటులో ఏకం అవుదాం. ఈ స్ఫూర్తితోనే నేను మీకు ఈ లేఖను రాస్తున్నాను. ఇప్పటికే మనమంతా అన్ని రంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని చూస్తున్నాం. మహిళలు శ్రమ, నిబద్ధతలతో తమ సామర్థ్యాలను చాటుకుంటున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అనే అంశం చాలా దశాబ్దాల పాటు చర్చలకే పరిమితమైంది. కానీ మేం 2023లోనే దానిపై చట్టం చేశాం. ఆ చట్టం ఆమోదాన్ని పొందిన రోజు, భారత దేశ పార్లమెంటరీ ప్రస్థానంలో స్ఫూర్తిదాయక మైలురాయిగా నిలిచిపోతుంది. యావత్ ప్రపంచం ఆ ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది. దేశ జనాభాలో సగం ఉన్న మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా మా ప్రభుత్వమే ముందడుగు వేసింది. ఇప్పుడు త్వరితగతిన ఆ చట్టాన్ని అమల్లోకి తేవడంపై ఫోకస్ పెట్టాం. దీనితో ముడిపడిన రాజ్యాంగ వ్యవహారాలపై ఇప్పటికే నిపుణులు, రాజకీయ నేతలతో చర్చించాం. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సెషన్‌లో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలి. చారిత్రక మార్పుకు నాంది పలకాలి" అని లేఖలో

# కాళేశ్వరం రిపేర్లు... సవాలే..



**కరీంనగర్ :** ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో సమయమే ప్రస్తుతం అదిపెద్ద సవాల్‌గా మారింది. వరదల సీజన్ వేగంగా దగ్గరపడుతున్న నేపథ్యంలో, పరిమిత గడువులోనే విస్తృత స్థాయి మరమ్మతులు పూర్తి చేయాల్సిన పరిస్థితి అధికారుల ముందుంది. ఒకవైపు దెబ్బతిన్న బరాజ్‌లు, పంప్ హౌస్‌లో సాంకేతిక సమస్యలు, మరోవైపు క్లిష్టమైన ఇంజినీరింగ్ పనులు.. ఈ రెండింటినీ సమాంతరంగా పూర్తి చేయడం పెద్ద పరీక్షగా మారింది.

అయితే ప్రాజెక్టులోని బరాజ్‌ల కుంగుబాటు కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చుక్క నీరు కూడా ఎత్తిపోయని విషయం తెలిసిందే. తాజాగా సీఎం రేవం త్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల పురోగతిపై సమీక్షించిన నేపథ్యంలో ప్రాజెక్టు వినియోగంలోకి రావడంపై ఆసక్తి నెలకొంది.కానీ రాబోయే రెండు, మూడు నెలల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరమ్మతులు గడువులో పూర్తవుతాయా అన్న ఉత్కంఠ రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది. నిర్ణీత గడువులోగా మరమ్మతు పనులు పూర్తి కావడంపై సాగునీటి నిపుణులు సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇలాంటి కీలక సమయం లో ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి.ఇదిలా ఉండగా మరోవైపు నిర్మాణ సంస్థలు పునరుద్ధరణ పనులకు ముం దుకు వస్తాయా అన్న సందిగ్ధత కూడా తెరపైకి వస్తుంది. గతంలో ఎదురైన సాంకేతిక లోపాలు, ఇప్పటికే కాళేశ్వరం నీళ్లు అందక లక్షల ఎకరాల సాగు అనిశ్చితిలో పడిన నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ కీలకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువులోగా, వరదలు రాకముందే ఈ మరమ్మతులు పూర్తుతైనే రైతులకు ఊరట, లేకపోతే వ్యవసాయ రంగానికి మరో పెద్దదెబ్బ తప్పదనే భావన మరింత బలపడుతోంది.కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి తాజా సమీక్ష, పనులు వేగవంతం చేయాలన్న కఠిన ఆదేశాలతో రైతుల్లో మళ్లీ ఆశ లు చిగురిస్తున్నా యి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో లక్షల ఎకరాల సాగు పూర్తిగా ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడటంతో, మరమ్మతులు త్వరగా పూర్తుతై నీటి సరఫరా పునరుద్ధరించే నమ్మకం రైతాంగంలో కొంత ఊరటనిస్తోంది. గతంలో ఈ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందిన సమయంలో పంటల దిగుబడులు పెరిగిన అనుభవం రైతులకు ఉన్నందున ఈసారి కూడా అదే పరిస్థితి తిరిగి వస్తుందన్న ఆశ స్పష్టంగా కనిపిస్తోంది.అయితే ఈ ఆశలతోపాటు ఆందోళ నకర పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. గతం లో మేడిగడ్డ వంటి కీలక భాగాల్లో తలెత్తిన సాం కేతిక లోపాలు, మరమ్మతుల్లో జరిగిన ఆలస్యం రైతుల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఇప్పటికీ పూర్తిస్థాయి పునరుద్ధరణపై స్పష్టత లేకపోవడం, ప నుల పురోగతిపై అధికారికంగా వెల్లడయ్యే వివరాలు పరిమితంగా ఉండటం రైతుల్లో అనుమా నాలను పెంచుతోంది. ఈసారి నిజంగా గడువులో పూర్తవుతాయా? అనే ప్రశ్న గ్రామాల్లో చర్చనీయాం శంగా మారింది.కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో నిర్మాణ సంస్థల స్పందన అత్యంత కీలకంగా మారింది. భారీస్థాయిలో సాంకేతిక మరమ్మతులు, నిర్మాణపరమైన పనులు అవసరమవుతున్న నేపథ్యం లో సంస్థలు ముందుకు వస్తాయా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా నిలిచింది. గతంలో ఎదురైన సాంకేతిక సమస్యలు, ప్రాజెక్ట్‌పై ఏర్పడిన ప్రతిష్ఠాత్మక ఒత్తిడి, ఆర్థిక లావాదేవీల అనిశ్చితి కలిసి కాంట్రాక్టర్లలో అభద్రతాభావం నెలకొంది.ముఖ్యంగా మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాల్లో లోపాలు బయటపడిన తర్వాత, మరమ్మతులు సాధారణ పనులు కాకుండా అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్ సవాళ్లుగా మారాయి. ఇలాంటి పనులకు నైపుణ్యం ఉన్న సంస్థలు మాత్రమే ముందుకు రావాల్సి ఉండగా, వాటి సంఖ్య పరిమితంగా ఉండటం కూడా ఒక సమస్యగా మారింది. ఇక చెల్లింపుల విషయంలో అస్పష్టత, గ్యారంటీలు, అదనపు ఖర్చుల భారం ఎవరు భరిస్తారు? అన్న అంశాలు కూడా కీలకంగా మారాయి.ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తేనే సంస్థలు ముందుకు వచ్చే అవ కాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. లేకపోతే టెండర్ ప్రక్రియ ఆలస్యం కావడం, పనులు ప్రారంభం కావడంలో జాప్యం ఏర్పడే ప్రమాదం ఉంది. దీంతో కాళేశ్వరం పునరుద్ధరణలో సాంకేతిక అంశాలకంటే నిర్మాణ సంస్థల భాగస్వామ్యం ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది. పనుల ప్రణాళిక, టెండర్లు, నిర్మాణ సంస్థల ఎంపిక, యంత్రాంగం సమీకరణ వంటి ప్రతి దశలో ఆలస్యం జరిగే అవకాశాలు ఉండటంతో గడువు మరింత కఠినంగా మారుతోంది. ముఖ్యంగా భారీస్థాయి నిర్మాణాల మరమ్మతులకు సాధారణంగా ఎక్కువ సమయం అవసరం ఉండగా, ఇప్పుడు మాత్రం కొద్ది నెలల్లోనే పూర్తి చేయాల్సిన ఒత్తిడి ఏర్పడింది. ఇక ముందస్తు వర్షాలు లేదా అనుకోని వరదలు వస్తే పనులకు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది. మరోవైపు అధికారులు రోజువారీ మానిటరింగ్, ప్రత్యేక బృందాల ఏర్పాటు, నిపుణుల పర్యవేక్షణ వంటి చర్యలు గడువుపై ప్రభావం చూపనున్నాయి.కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా సుమారు 8 లక్షల ఎకరాల సాగుభూమి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడిన ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పంటల సాగు పెద్దఎత్తున ప్రభావితమవుతోంది. నీటి సరఫరా నిలిచిపోవ డంతో రైతులు ఏ పంట వేయాలన్న దానిపై స్పష్టత లేక గందరగోళంలో పడుతున్నారు.ఇప్పటికే రాబోయే సాగు సీజన్ దృష్ట్యా రైతులు ప్రణాళికలు సి ద్ధం చేసుకోవాల్సిన సమయంలో, నీటి లభ్యతపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. కొందరు రైతులు తక్కువ నీటితో పెరిగే పంటల వైపు మళ్లుతుండగా, మరికొందరు పూర్తి గా సాగును వాయిదా వేసే పరిస్థితి కనిపిస్తోంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది.

# పొంగులేటి ఉక్కిరిబిక్కిరి



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య అవినీతి అస్త్రాల యుద్ధం పతాక స్థాయికి చేరింది. గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా హరీష్ రావు, కేటీఆర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను తిప్పికొట్టడంలో కాంగ్రెస్ మంత్రుల స్పందన కేవలం డిఫెన్సివ్ గా మాత్రమే ఉందని, బలమైన కౌంటర్ ఇవ్వడంలో వారు వెనుకబడిపోతున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు వ్యూహాత్మకంగా మంత్రి పొంగులేటిని ముందు పెట్టి ప్రభుత్వంపై విరుచుకుపడుతు న్నారు. ప్రధానంగా నాదర్‌గుల్ భూముల్లో 7,000 కోట్ల కుంభకోణం జరిగిందని, ఇందులో మంత్రి కుటుంబానికి చెందిన సంస్థల ప్రమేయం ఉందని హరీష్ రావు ఆరోపించారు. దీనికి తోడు రాఘవ కన్స్ట్రక్షన్స్ ద్వారా అక్రమ మైనింగ్ సాగిస్తున్నారని, కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టుల్లో అక్రమాలు జరిగాయని కేటీఆర్ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఆరోపణలు కేవలం ఒక మంత్రికి పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా ఈ వివాదాల్లోకి లాగుతూ బీఆర్ఎస్ మైలేజ్ పొందుతోంది.బీఆర్ఎస్ చేస్తున్న నిర్దిష్టమైన ఆరోపణలకు కాంగ్రెస్ మంత్రులు ఇస్తున్న సమాధానాలు చాలా బలహీనంగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి , ఇతర మంత్రులు ఈ ఆరోపణలను నిరాధారమైనవి అని కొట్టిపారేసినప్పటికీ, ప్రజల్లోకి బలమైన సంకేతం పంపడంలో విఫలమయ్యారన్న అంచనాలు వస్తున్నాయి. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే ఈ ఆరోపణలు చేస్తున్నారు అనే ఒకే మాటను వారు పదే పదే చెబుతున్నారు. దీనివల్ల ప్రస్తుత ఆరోపణలపై స్పష్టత ఇవ్వడం కంటే, పాత విషయాలను తోడటంపైనే వారు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు.బీఆర్ఎస్ నాయకత్వం ఒక టీమ్‌గా విరుచుకుపడుతుంటే, కాంగ్రెస్ వైపు నుండి కేవలం పొంగులేటి మాత్రమే సమాధానం చెప్పాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇతర కీలక మంత్రులు ఈ వివాదాల జోలికి వెళ్లకపోవడం లేదా అరకొరగా స్పందించడం వల్ల ప్రభుత్వం డిఫెన్స్ లో పడిపోయిందనే భావన కలుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో ఉండటం, ఇక్కడ మంత్రుల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు ప్రజల మెదళ్లలోకి బలంగా వెళ్తున్నాయి. మైనింగ్ ఆదాయంపై బీఆర్ఎస్ లేవనెత్తిన సాంకేతిక అంశాలకు ప్రభుత్వం నుండి పక్కాగా సమాధానం రావడం లేదు. ఇసుక ధరలు పెరిగాయని, ఆదాయం ఎందుకు తగ్గింది? అనే ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పలేక, దానిని చిన్న విషయం గా కొట్టిపారేయడం విమర్శలకు తావిస్తోంది. సీఐడీ విచారణకు ఆదేశించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, సిట్టింగ్ మినిస్టర్‌పై సీఐడీ విచారణ ఎలా నిష్పక్షపాతంగా జరుగుతుంది అనే ప్రతిపక్షాల ప్రశ్నకు మంత్రుల దగ్గర గట్టి సమాధానం లేదు.రాజకీయంగా బీఆర్ఎస్ ఇప్పుడు అటాకింగ్ మోడ్‌లో ఉంది. కాంగ్రెస్ మంత్రులు కేవలం ఆరోపణలు నిరూపించండి.. నేను రాజీనామా చేస్తా వంటి పాత డైలాగులతో కాకుండా, డేటా, డాక్యుమెంట్లతో కూడిన కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. లేకపోతే, ఈ అవినీతి ముద్ర ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. ముఖ్యంగా పాలనలో పారదర్శకత ఉందని చెప్పుకుంటున్న కాంగ్రెస్, ఇలాంటి ఆరోపణల సమయంలో మరింత వేగంగా ,బలంగా స్పందించకపోతే ప్రజల్లో అనుమానాలు పెరిగే ప్రమాదం ఉందని అనుకోవచ్చు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు

**హైదరాబాద్ :** విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు అందించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే 1 నుంచి 12వ తరగతి విద్యార్థులు పాలు అందిస్తారు.పంపిణీ కోసం రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి(విజయ డెయిరీ)కి మె?దటి విడతగా.. రూ.120 కోట్ల ఆర్డర్ ఇచ్చింది ప్రభుత్వం. వచ్చే విద్యా సంవత్సరం జూన్‌లో పాఠశాలలు తెరిచేనాటి నుంచి పాలు సరఫరా చేయాలని చెప్పింది. వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు అందనున్నాయి. విద్యార్థులకు పాలు పంపిణీ చేయాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ బాధ్యతలు విజయ డెయిరీకి అప్పగించాలని ఆదేశాలు ఇచ్చారు.ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉదయంపూట బ్రేక్ ఫాస్ట్‌తోపాటుగా పాలను అందజేయనున్నారు. విద్యార్థుల్లో రక్తహీనతను తగ్గించడం, వారికి పౌష్టికాహార లోపాన్ని నివారించాలని ప్రభుత్వం అనుకుంటోంది. అందులో భాగంగా ఈ పథకాన్ని తీసుకొస్తుంది. జూన్ నెలలో విద్యాసంస్థలు పున:ప్రారంభం అయ్యే సమయానికి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విద్యాశాఖ అనుకుంటోంది. రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఈ పథకం లబ్ధి చేకూరుస్తుంది.ఈ పథకం అమలులో భాగంగా పాల సరఫరా బాధ్యతను ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీకి అప్పగించారు. ఇందుకు రూ.120 కోట్ల విలువైన భారీ ఆర్డర్‌ను ప్రభుత్వం కేటాయించింది. పాలు త్వరగా పాడవకుండా ఉండేందుకు, పంపిణీ సులభతరం చేయడానికి 150-200 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను సిద్ధం



చేయనున్నారు.జూన్ వరకు ఈ ప్యాకెట్లను స్కూళ్లకు చేర్చడానికి డెయిరీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనితో విద్యార్థులకు నాణ్యమైన పాలు అందుతాయనే నమ్మకం వ్యక్తం అవుతోంది.విద్యార్థులకు అందించే ఆహారంలో వైవిధ్యాన్ని, పోషక విలువలను సమపాళ్లలో అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక మెనూను రూపొందించింది. ఇందులో భాగంగా.. వారానికి మూడు రోజులు పాలను, మిగిలిన మూడు రోజులపాటు రాగి జావను పంపిణీ చేస్తారు. రాగి జావలో కాల్షియం, ఐరన్ అధికంగా ఉండటం వలన విద్యార్థులకు ఇది ఎక్కువగా ఉపయోగపడుతుంది. మధ్యాహ్నం భోజనం, ఉదయం పూట పౌష్టికాహారంతో విద్యార్థుల ఎదుగుదల బాగుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాదు పాఠశాలల్లో హాజరుశాతం పెరగుతుందని అధికారులు చెబుతున్నారు.

## అటకెక్కిన 'రింగు'..

-మొదటిపేజీ తరువాయి

పిలుస్తారన్న మాట వినిపిస్తోంది. వెరసి, రీజినల్ రింగురోడ్డు ఉత్తర భాగం పనులు ఇప్పట్లో మొదలు కావు.

### ప్రయారిటీ జాబితాలో లేకపోవటమే...

ట్రిపుల్ ఆర్ రెండు భాగాలు పూర్తి చేసేందుకు దాదాపు రూ.40 వేల కోట్లు ఖర్చు కానున్నాయి. అందులో ప్రస్తుతానికి ఉత్తర భాగాన్ని మాత్రమే కొలిక్కి తెస్తున్నందున, దానికి రూ.18 వేల కోట్ల వరకు ఖర్చు కానుంది. దేశవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్ వేలు, జాతీయ రహదారుల విస్తరణపై ఫోకస్ చేస్తున్న కేంద్రం వాటిని ప్రయారిటీ లిస్టులో చేర్చుకొని పనులు మొదలుపెడుతోంది. ట్రిపుల్ ఆర్ ప్రయారిటీ జాబితాలో లేదు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలు, రాజకీయంగా లాబీయింగ్ చేస్తున్న రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు వీలు చిక్కుతోంది. గతంలో భారత్‌మాల పరియోజనలో ట్రిపుల్ ఆర్‌ను చేర్చి వేగంగా టెండర్ల ప్రక్రియ వరకు తెచ్చినా, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి--కేంద్రానికి మధ్య ఆ ప్రాజెక్టు భూసేకరణ డబ్బు డిపాజిట్ చేసే విషయంలో పేచీ నెలకొని మాటల యుద్ధానికి దారి తీసింది. దీంతో ట్రిపుల్ ఆర్‌ను అప్పట్లో ప్రయారిటీ జాబితా నుంచి కేంద్రం తొలగించింది. ఇప్పటికీ దాదాపు అదే పరిస్థితి కొనసాగుతోంది. టెండర్లు పిలిచినా, కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆధ్వర్యంలోని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌ప్ అప్రైజల్ కమిటీ ఆమోద ముద్ర వేయలేదు.కేంద్ర ఆర్థిక శాఖ పర్యవేక్షణలో ఉండే ఈ కమిటీ ఆమోద ముద్ర వేస్తేనే ఆ ప్రాజెక్టుకు బడ్జెట్ విడుదలవుతుంది. ఆ ఆమోదం లేకుంటే టెండర్లను ఖరారు చేయటం కుదరదు. ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగానికి ఇప్పుడు ఆ కమిటీ ఆమోదం లభించాల్సి ఉంది. బడ్జెట్ విడుదల కాకపోయేసరికి టెండర్లను ఖరారు చేయలేక అరడజను మార్లు గడువు పొడిగిస్తూ ఎన్‌హెచ్‌ఏఐ కాలయాపన చేయాల్సి వస్తోంది.

### ఖర్చు తగ్గించాలని....

రింగురోడ్డుకు భారీగా ఖర్చు చేయాల్సి రావటాన్ని కూడా ఇటీవల సమీక్షించిన కేంద్ర ఆర్థిక శాఖ, ఖర్చును తగ్గించాల్సిందిగా కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖకు సూచించింది. ఆమేరకు ఆ శాఖ కార్యదర్శి పలు దఫాలు సమావేశమై, చాలా ప్రత్యేకతల్లో కోత విధించారు. ఏకంగా ఎనిమిది వరుసల రోడ్డును ఆరు వరుసలకే కుదించారు. సర్వీసు రోడ్డు ఆప్షన్ తొలగించారు. రోడ్డు ఎత్తు, అండర్‌పాస్‌ల సంఖ్య తగ్గించారు. చివరకు దానిమీద సెంట్రల్ లైటింగ్ సిస్టంను కూడా తొలగించారు. చివరకు దాన్ని ఎక్స్‌ప్రెస్ వేగా కాకుండా సాధారణ జాతీయ రహదారిగానే నిర్మించాలని తేల్చారు. దాదాపు రూ.4 వేల కోట్ల ఖర్చును తగ్గించటంతో ఇక అనుమతి వస్తుందని అంతా భావించారు. కానీ, ఉత్తర ప్రదేశ్‌లోని ఓ కీలక రోడ్డుకు అనుమతి ఇచ్చి కమిటీ చేతులు దులుపుకొంది. ఇంతలో ఆర్థిక సంవత్సరం ముగిసిపోవటంతో బడ్జెట్ ఖరారుకు వీలుచిక్కదు. కొత్త ఆర్థిక సంవత్సరంలో, మళ్లీ రోడ్ల ప్రయారిటీ జాబితా రూపొందించాల్సి ఉంది. అందులో ప్రాధాన్య రహదారిగా ట్రిపుల్ ఆర్ గుర్తింపు దక్కించుకుంటే జూన్ నాటికి దానికి అనుమతి వచ్చే అవకాశముంది. కాదంటే, ఏడాది చివరి వరకు ఎదురు చూడాల్సిందేనని తెలుస్తోంది.

## వచ్చే ఏడాది పాదయాత్ర చేస్తా..

-మొదటిపేజీ తరువాయి

కా రణాలతో పార్టీ పెడితే నిలబడదని పేర్కొన్నారు. పార్టీ ఏర్పడి 25 ఏళ్లు అవుతోందని బీఆర్ఎస్‌కు ఉద్యమంలో, అధికారంలో, ఇప్పుడు ప్రతిపక్ష హోదాలో పనిచేసిన అనుభవం ఉందని చెప్పారు.

### బీఆర్ఎస్ నుంచి టీఆర్ఎస్‌గా..

బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చే ప్రతిపాదన ఉందని, తుది నిర్ణయం అధినేతదే అని కేటీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని తెలిపారు. జిల్లాల ఏర్పాటులో ఎక్కడైనా ప్రజా సౌకర్యాల మేరకు స్థానిక మార్పులు చేస్తే అంగీకరిస్తామని, అయితే జిల్లాలను ఎత్తివేస్తామంటే ఊరుకోబోమని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో లోపాలు జరిగాయని, ఉత్తర తెలంగాణలో ప్రవాసులు అధికంగా ఉండే జిల్లాల్లో గల్ఫ్ పాలసీ తీసుకురాకపోవడంతోపాటు, స్థానిక నాయకులను కలుపుకోకపోవడం, నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే కేంద్రంగా పనిచేయడం వంటి లోపాలు జరిగాయన్నారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘాన్ని పునర్నిర్మిస్తామని తెలిపారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతారనేది ఓ భ్రమ మాత్రమేనని.. 40 ఏళ్లలో ఎంతమంది జైలుకు వెళ్లి సీఎంలు అయ్యారని ప్రశ్నించారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, జీవన్‌రెడ్డి లాంటి సీనియర్ల చేరిక పార్టీకి మరింత బలాన్నిస్తుందని తెలిపారు. పార్టీలో ఆధిపత్య పోరు లేదని, అధ్యక్షుడు ఎలాంటి వర్క్ ఇస్తే, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆ వర్క్ చేస్తానన్నారు. తాను ఆల్‌రౌండర్‌ను అని, వయసుకు మించి బాధ్యతలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.

## విస్తరిస్తున్న ప్రచండ వేసవి

-మొదటిపేజీ తరువాయి

పెరిగాయి. 1961--2023 మధ్యకాలంలో, మధ్య అక్షాంశాలలోని భూభాగాలు, తీర ప్రాంతాలు, సముద్రాల్లో ప్రతి సంవత్సరం వేసవికాల వ్యవధి పెరిగింది. తొలి 3 దశాబ్దాల కంటే ఆ తర్వాత మరింత పెరిగింది. 1990--2023 మధ్యలో వేసవి కాలం నిడివి పెరుగుదల సగటు రేటు సుమారుగా దశాబ్దానికి ఆరు రోజులు. అంటే.. 1990తో పోలిస్తే 2023లో వేసవి సుమారు 20 రోజులు ఎక్కువ.

### కొన్ని నగరాల్లో మరీ ఎక్కువ

వేసవికాలం కొన్ని నగరాల్లో సంవత్సరానికి ఒక రోజు కంటే ఎక్కువగా పెరుగుతోంది. ఉదాహరణకు సిడ్నీ (ఆస్ట్రేలియా)లో ప్రతి దశాబ్దానికి వేసవికాలం 14.8 రోజుల చొప్పున పెరుగుతోంది. అంటే 1990లో 80 రోజులుగా ఉన్న వేసవికాలం ఇప్పుడు సుమారు 130 రోజులకు చేరుకుంది. మిన్నియాపాలిస్ (అమెరికా)లో ప్రతి దశాబ్దానికి 9.3 రోజులు, టొరంటో (కెనడా)లో 8 రోజులు పెరుగుతోంది. వేసవిలో వేడి అంతకంతకూ పెరగడం వల్ల మధ్య అక్షాంశ దేశాల్లోని మనుషుల్లో వేడికి తట్టుకునే శారీరక సామర్థ్యం క్షీణించొచ్చు. పగలు, రాత్రి వేళల్లో శరీరాన్ని చల్లబరచుకోవడానికి మరింత శక్తి అవసరం కావొచ్చని అధ్యయనం పేర్కొంది. ఈ పెరిగే వేసవి తీవ్రత ప్రతికూల ప్రభావం పంటలపై కూడా ఉంటుంది. వసంతకాలం నుంచి వేసవికి, వేసవి నుంచి శరదృతువుకు వాతావరణం మారే దశల్లో వేగం పెరిగింది. దీంతో, వేసవి వేడి తీవ్రత కూడా పెరుగుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. ఈ మార్పులపై ఆధారపడిన వ్యవస్థలకు సర్దుబాటు చేసుకోవడానికి సమయం తక్కువగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ప్రజలు అధిక ఉష్ణోగ్రతలకు ఇంకా అలవాటు పడని సీజన్ ప్రారంభ రోజుల్లోనే ప్రాణాంతకమైన వడగాలులకు దారితీయొచ్చని హెచ్చరిస్తున్నారు.

## బిల్లుకు మద్దతితివ్వకుంటే చరిత్రహీనులు



కేంద్రప్రభుత్వం తీసుకవచ్చిన మహిళా బిల్లును అడ్డుకంటే చరిత్ర హీనులవుతారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతివ్వాలని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకమని.. మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిందేనన్నారు. అయితే అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్లకు లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వాలని కోరారు. కాగా ఈ నెల 16,17,18 తేదీలలో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో బీజేపీ తమ పార్టీ ఎంపీలకు త్రీ-లైన్-విప్ జారీ చేసింది. ప్రభుత్వం కొన్ని కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించుకునే అవకాశం ఉన్నందున సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపింది.

## సంపాదకీయం

# అన్ని రంగాలపై యుద్ధప్రభావం

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు కేవలం భౌగోళిక రాజకీయాలకే పరిమితం కాలేదు. అవి గ్లోబల్ సప్లై చైన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. యుద్ధం అనేది మానవ సమాజానికి అత్యంత ప్రమాదకరం. చరిత్రలో జరిగిన ప్రపంచ యుద్ధాలు అపార నష్టాన్ని మిగిల్చాయి. యుద్ధం వల్ల కేవలం రెండు దేశాలకే కాదు, మొత్తం ప్రపంచానికే కోలుకోలేని నష్టం జరిగి ఆర్థిక సంక్షోభంలోకి అనివార్యంగా నెట్టబడతాయి. యుద్ధం వల్ల జరిగే ప్రధాన నష్టం ప్రాణనష్టం. లక్షలాది మంది సైనికులు, సాధారణ ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతారు. అనేక కుటుంబాలు తమ బంధువులను కోల్పోయి దుఃఖంలో మునిగిపోతాయి. రెండోది ఆర్థిక నష్టం. యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. పరిశ్రమలు, వ్యవసాయం నిలిచిపోతాయి. ప్రభుత్వాలు రక్షణ ఖర్చుల కోసం భారీగా నిధులు ఖర్చు చేయాల్సి వస్తుంది. మూడవది మౌలిక సదుపాయాల నష్టం. యుద్ధ సమయంలో రహదారులు, వంతెనలు, భవనాలు ధ్వంసమవుతాయి. విద్యుత్, నీటి సరఫరా వంటి అవసరమైన సేవలు నిలిచిపోతాయి. నాలుగోది శరణార్థుల సమస్య. యుద్ధం కారణంగా ప్రజలు తమ ఇళ్లను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా ఇరాన్?లో ఇప్పటికే ప్రజలు సంక్షోభంలో బతుకుతున్నారు. ప్రపంచ చమురు వాణిజ్యంలో 20 శాతం, భారతదేశ ముడి చమురు దిగుమతుల్లో 50 శాతం వాటా కలిగిన హోర్ముజ్ జలసంధి ప్రస్తుతం ఒ ప్రమాదకరమైన మలుపులో ఉంది. జల సంధి అధికారికంగా మూసివేయకపోయినా అక్కడ పెరిగిన ఇన్సూరెన్స్ రేట్లు, దాడులకు భయంతో షిప్పింగ్ కార్యాకలాపాలు స్తంభించిపోయాయి. దాదాపు 4500 భారతీయ ఎగుమతిదారులు, 1800 మంది దిగుమతిదారులు ఈ మార్గంపై ఆధారపడి ఉన్నారు. షిప్పింగ్ కంపెనీలు ఇప్పుడు వార్ రిస్క్ సర్ఛార్జ్, ఎమర్జెన్సీ ఫ్యూయల్ సర్ఛార్జ్ వంటి కొత్త పన్నులను విధిస్తున్నాయి. దీని వల్ల కంటైనర్ రవాణా ఖర్చు ఏకంగా రెండు వేల నుంచి మూడు వేల డాలర్ల వరకు పెరిగింది షిప్పింగ్ ఆలస్యం వల్ల వస్తువులు చేరడానికి పట్టే సమయంలో మరో పది నుంచి ఇరవై రోజులు పెరుగుతోంది. ఆసియాలోనే అతి పెద్ద ఆటోమొబైల్ విడిభాగాల మార్కెట్ అయిన ఢిల్లీలోని కశ్మీర్ గేట్‌లోని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ముడి చమురు ధరలు పెరగడం వల్ల ప్లాస్టిక్, రబ్బర్, ప్యాకేజింగ్ మెటీరియల్స్ ధరలు పెరిగాయి. మార్కెట్ నిపుణుల ప్రకారం విడిభాగాల తయారీ ఖర్చు 25 శాతం నుంచి 50 శాతం వరకు పెరిగింది. మరోవైపు ఇంధన ధరల పెరుగుదల వల్ల ఫ్యాక్టరీల్లో కార్మికులు స్వగ్రామాలకు తరలిపోతుండటంతో ఉత్పత్తి కుంటుపడింది. రబ్బర్ విడిభాగాల తయారీ ఖర్చు పది నుంచి 16 రూపాయలకి పెరగగా, ముడి చమురు ధరల పెరుగుదల వల్ల ప్లాస్టిక్ వస్తువుల ధరలు రెట్టింపు అవుతున్నాయి. దీనికి తోడు హుర్మూజ్ జలసంధి వద్ద సుమారు 2,300 పెట్రోలియం కంటైనర్లు నిలిచిపోవడం వల్ల సప్లై పూర్తిగా దెబ్బతింది. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి తయారీదారులు ధరలను పెంచడం అనివార్యమని ప్రకటించారు. ముడిసరుకుల ధరలు పెరగడం వల్ల కార్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు ఐదు శాతం నుంచి ఆరు శాతం వరకు పెరగనున్నాయి. మెర్సిడెస్ బెంజ్, ఆడి వంటి సంస్థలు ఇప్పటికే రెండు శాతం ధరల పెంపును ప్రకటించాయి. షూస్, ప్లాస్టిక్ ఆధారిత దుస్తుల ధరల 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. వాహన తయారీ సంస్థలు పాండమిక్ సమయంలో చేసినట్టుగానే క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. అల్యూమినియం, కాపర్, ఎలక్ట్రానిక్ విడిభాగాల కోసం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే మార్గాలను అన్వేషిస్తున్నాయి. అయినప్పటికీ భారత్ విడిభాగాలు దిగుమతుల్లో చైనా వాటా 30 శాతంగా ఉంది. జర్మనీ, దక్షిణ కొరియా నుంచి కూడా దిగుమతులు పెరుగుతున్నప్పటికీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల నియంత్రణ అనేది తయారీదార్లకు ఒక సవాల్‌గా మారింది. నేటి పరిస్థితులు చూస్తుంటే 1970 నాటి అంతర్జాతీయ సంక్షోభాన్ని గుర్తు తెస్తుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం చమురు మాత్రమే కాదు, టైల్స్, పేపర్, పెట్రోకెమికల్ ఉత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. పశ్చిమాసియాలో జరుగుతున్న ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం గత నెల రోజులుగా తీవ్రస్థాయిలో కొనసాగుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. యుద్ధంపై అమెరికా ఇప్పటికే 27 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. యుద్ధానికి ప్రతి సెకనుకు 10,300 వేల డాలర్స్ ఖర్చు అవుతున్నాయి, ఆయుధాలకు, 320మిలియన్, విమానాలకు 245 మిలియన్, నేవీకి 155 మిలియన్, రక్షణ వ్యవస్థకు 95 మిలియన్ డాలర్లు, దీనివలన భవిష్యత్ లో అమెరికా ఎదుర్కొనే సంక్షోభం గ్రహించి అమెరికా చరిత్రలో తొలిసారి 50 రాష్ట్రాలలో 'నో కింగ్ నో వార్' నినాదంతో లక్షలాది ప్రజలు నిరసన వ్యక్తం చేశారు, ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు యుద్ధం ముగియాలని కోరుకుంటున్నాయి. కానీ అమెరికా అవలంబిస్తున్న విధానాల వలన యుద్ధం ఇప్పట్లో ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. హోర్మూజ్? జలసంధి తెరిచేందుకు ప్రయత్నిస్తే ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. నాటో కూటమిని ట్రంప్ మద్దతు కోరినా సానుకూల స్పందన లేదు. దీనితో అమెరికా దిక్కు తోచని పరిస్థితుల్లో కూరుకుపోయిందని అర్థమవుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ ఇతర గల్ఫ్ దేశాలు అనేక రకాల నష్టాలు ఎదుర్కొంటున్నాయి. తిరిగి కోలుకోవడానికి ఎన్ని ఏండ్లు పడుతుందో చెప్పలేం. అమెరికా సైనిక స్థావరాల మీద ఇరాన్ దాడులు చేయడం కొనగిస్తూనే వుంది. పైగా అమెరికాకు చెందిన 18 కంపెనీలపై దాడులు చేస్తామని హెచ్చరించడంతో లక్షలాది ఉద్యోగులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ ఇరాన్ పై నిరంతర దాడులు చేస్తోంది, అయితే యుద్ధంతో ఎలాంటి సంబంధం లేని భారతదేశం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. అన్ని రంగాలలో సంక్షోభం నెలకొంది. యుద్ధ ప్రభావంతో తగ్గిన నౌకల రవాణా వల్ల ముడి సరుకు దిగుమతి తగ్గి రెట్టింపు స్థాయిలో ధరలు పెరిగాయి. ఒక్క ఫార్మా రంగంలోనే మార్చినెలలో రూ. 5000 కోట్లు నష్టం జరిగింది అని అంచనా వేస్తు న్నారు. చమురు, గ్యాస్ ధరల పెరుగుదల, ఆహార పదార్థాల కొరత, వలన సామాన్య ప్రజలకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పని పరిస్థితి. వ్యవసాయ రంగంలో కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది,

# మహనీయుల స్ఫూర్తితో కుల వివక్షను తరిమికొడదాం

'కుల వివక్ష ఇప్పుడు ఎక్కడుంది? ఇప్పుడంతా మారిపోయింది అందరూ కలిసి తింటున్నారు. కలిసి తిరుగుతున్నారు. హోటళ్లలో, జాతర్లలో, ఉత్సవాల్లో అన్నింట్లో కలిసే ఉంటున్నారు. ఇంకెక్కడుంది?' ఈమధ్య మనువాదుల నుండి ఈ మాటలు వినిపిస్తున్నాయి. మోడీ పాలనలో దేశం చాలా మారిందంటున్నారు. వివక్ష లేనే లేదంటున్నారు. కానీ?నేటికీ నిచ్చెన మెట్ల కుల జాఢ్యం అణగారిన ప్రజల్ని పట్టి పీడిస్తూనే ఉంది. మాలమాదిగ పల్లెల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కనిపిస్తూనే ఉంది. అయితే గతంలో ఉన్నంత మొరటుగా ఇప్పుడు లేకపోవచ్చు కానీ, కులవివక్ష రూపం మార్చుకుని మరో రూపంలో కొనసాగుతున్నది. శాస్త్ర, సాంకేతిక రంగం ఇంత అభివృద్ధి చెంది మంచి ఫలితాలు సాధిస్తుంటే ఇదేం కులవివక్ష అనుకోవచ్చు. స్వాతంత్ర్యం రాక ముందు, వచ్చిన తర్వాత కొనసాగడానికి అగ్రవర్ణాల ఆధిపత్యంతో నడిచే పాలక ప్రభుత్వాలే కారణమని చెప్పవచ్చు. మన రాష్ట్రంలోనూ దళితులపై దుర్మార్గమైన దాడులు, దౌర్జన్యాలు, లైంగిక అకృత్యాలు, హత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని జాతీయ నేర విభాగం నివేదికలు తెలుపుతున్నాయి. నగరాల్లో శాకాహారులకు మాత్రమే ఇళ్లు అద్దెకిస్తారు. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలకు అద్దెకు ఇవ్వరు. పైగా 'శాకాహారులకు మాత్రమే ఇల్లు అద్దెకు ఇవ్వబడును' అని తమ ఇంటి గోడలు, గేట్‌లకు బోర్డులు పెడుతున్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి 164 రకాల కులవివక్ష రూపాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. పరిష్కారం కోసం సూచనలు చేసింది. కమిషన్ ఏర్పాటు చేసిన పాలకులు ఆ సూచనలను చిత్తశుద్ధితో అమలు చేయాలి కదా! నేటికీ పున్నయ్య సిఫారసు చేసిన నలభై అంశాల్ని సర్కార్ పట్టించుకోవడమే లేదు. ఫలితంగా నేటికీ కుల వివక్ష రూపాలు కొనసాగుతున్నాయి. పున్నయ్య కమిషన్ చేసిన సిఫారసుల్లో ప్రధానమైనది?వారంలో ఒకరోజు ప్రభుత్వ అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కుల వివక్షను గుర్తించి దాన్ని రూపుమాపడానికి ప్రయత్నించడం. కానీ ఎక్కడా ఆ సిఫారసు అమలుకు నోచుకోవటం లేదు. 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రతి నెల చివరి రోజు కుల వివక్ష, అంటరానితనంపై చైతన్య సదస్సులు నిర్వహించాలని పేర్కొన్నది. కానీ దాన్ని ఎక్కడా అమలు జరపటం లేదు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు జరిగిన సందర్భంలో ఏకైక రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పూర్తిగా నీరుగారుస్తున్నారు. 41 సి.ఆర్.పి.సి కింద స్టేషన్ బెయిలిస్తూ దాడులు మరింతగా పెంచడానికి ఊతమిచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు. ఆరెస్సెస్-బిజెపి మనువాద మతోన్మాద విధానాలు పల్లెల వాతావరణాన్ని చెదరగొడుతున్నాయి. కుల వివక్ష, అంటరానితనాన్ని మరింతగా విస్తృత పరుస్తున్నాయి. చినజీయర్ స్వామి లాంటి వారు 'కులం ఉండాల్సిందే, కులం పోకూడదు. ఒక మనిషి శరీరానికి కాళ్లు రెక్కలు ఎంత అవసరమో, దేశానికి కులాలు అంత అవసరం' అని ప్రబోధిస్తున్నారు. గ్రామ సీమల్లో దళితులు అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తే?దానికి పోటీగా ఆరెస్సెస్ వారు?ఇతరులను రెచ్చగొట్టి, ఇతర నాయకుల విగ్రహాలను పెట్టి ప్రజల మధ్య ఘర్షణలను సృష్టించి కులాల కుంపటిని రగిలించి రాజకీయాలు నడుపుతున్నారు. పూలే, అంబేద్కర్ జయంతి, వర్ధంతుల సందర్భంగా దండలేసి దండాలు పెట్టి వారి ఆశయాలు నెరవేర్చినట్టు భావిస్తుంటారు కొందరు. కానీ పూలే, అంబేద్కర్ తమ వ్యక్తిగత జీవితంలో అనుభవించిన కుల వివక్షను పారదోలటానికి ప్రత్యక్ష ప్రతిఘటనా ఉద్యమాలు నిర్మించారు. వాటి గురించి మాత్రం ఆలోచించరు. పూలే-అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తున్న కె.వి.పి.ఎస్?నేటికీ కొనసాగుతున్న కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటనా ఉద్యమాలను చేయసాగింది. అందులో భాగంగానే ఈ నెల 11 (పూలే జయంతి) నుండి 14 (అంబేద్కర్ జయంతి) వరకు ఈ ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. క్షేత్ర స్థాయిలో కుల వివక్షపై సమగ్ర సర్వేలు చేసి ప్రత్యక్ష ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించాలని సంఘం నిర్ణయించింది. సమాజహితం కోరుకునే వ్యక్తులు, శక్తులు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ ఈ ఉద్యమాల్లో పాలుపంచుకోవాలని కె.వి.పి.ఎస్ పిలుపునిస్తోంది. చాప కింద నీరులా పాకుతున్న మనువాద సంస్కృతి, కుల వివక్ష, అంటరానితనం పూర్తిగా రూపుమాపబడాలంటే ప్రజలు ఐక్యంగా పూనుకోవాలి. వీటిని ప్రతిఘటించి పారదోలాలి.

# ప్రజారోగ్యంపై కల్తీ ప్రభావం!

నిత్యం మనం తీసుకునే ఆహారం అమృతం కావాలి. కానీ నేడు అది నెమ్మదిగా ప్రాణాలను హరించే విషంగా మారుతోంది. లాభాపేక్ష అనే రాక్షసి కోరల్లో చిక్కుకున్న ఆహార రంగం, సామాన్యుడి ఆరోగ్యంతో చెలగాటమాడు తోంది. 'సర్వం కల్తీమయం' అన్నది కేవలం ఒక నానుడి కాదు. నేడు అది మన కళ్లముందు కదలాడుతున్న భయంకర వాస్తవం. భారతదేశంలో సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు పెరగడం అటుంచితే, కనీస ఆరోగ్య భద్రత కరువవ్వడం ఆందోళన కలిగించే అంశం. వాతావరణ కాలుష్యం ఒకవైపు ఊపిరితిత్తులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే, మరోవైపు మనం తినే ఆహారంలో చేరుతున్న రసాయనాలు నిశ్శబ్దంగా మృత్యువును ఆహ్వానిస్తున్నాయి. ఉదయం నిద్రలేచిన దగ్గరి నుండి వాడే టూత్‌పేస్ట్, పాలు, టీపొడి, వంటనూనె, పప్పుధాన్యాలు.. ఇలా ఒకటేమిటి, ఏ వస్తువును తాకినా అందులో కల్తీ ఉందన్న వార్తలు వినియోగదారుడి వెన్నులోవణుకు పుట్టిస్తున్నాయి. గతంలో కల్తీ అంటే ఏదో ఒక వస్తువులో తక్కువ నాణ్యత గల పదార్థాలను కలపడం అని అనుకునేవారు. కానీ నేడు అది ఒక వ్యవస్థీకృత నేరంగా రూపాంతరం చెందింది. ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన దాడులు చూస్తుంటే, ఒక భారీ నెట్‌వర్క్ దీని వెనుక ఉన్నట్లు అర్థమవుతోంది. పాలు, పాల ఉత్పత్తులు: సూరత్ వంటి నగరాల్లో యూరియా, డిటర్జెంట్, ప్రాణాంతక రసాయనాలతో 'సింథటిక్ పాలు' తయారు చేయడం మానవత్వం లేని చర్య. పసిపిల్లలు తాగే పాలపై కూడా కనికరం లేని లాభాపేక్ష ఇది. పన్నీర్, నెయ్యిలో జంతువుల కొవ్వును కలపడం వంటి ఘటనలు ఆధ్యాత్మిక భావనలతోపాటు ఆరోగ్య భద్రతను కూడా దెబ్బతీస్తున్నాయి. ఢిల్లీలో వెలుగులోకి వచ్చిన నకిలీ టూత్‌పేస్ట్ తయారీ కేంద్రం మన దైనందిన జీవితంలో ఏ వస్తువునూ నమ్మలేమని నిరూపించింది. బ్రాండెడ్ కంపెనీల పేర్లతో నకిలీ ప్యాకింగ్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. రీ-లేబులింగ్ మాఫియా: గడువు ముగిసిన సాఫ్ట్‌డ్రింక్స్, ప్యాక్డ్ ఫుడ్స్‌పై పాత తేదీలను చెరిపివేసి కొత్త తేదీలు ముద్రించడం ద్వారా వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో నగర జీవనం చాలా వేగంగా మారిపోయింది. ఉరుకులు పరుగుల జీవితంలో సొంతంగా వంట చేసుకునే తీరిక లేక చాలామంది బయటి ఆహారంపై ఆధారపడు తున్నారు. బిర్యానీ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ అవుట్‌లెట్లు నేడు ప్రతి గల్లీలోనూ దర్శనమిస్తున్నాయి. అయితే, ఈ కేంద్రాల్లో శుభ్రత అనేది మచ్చుకైనా కనిపించడం లేదు. హైదరాబాద్ వంటి నగరాల్లో వెలుగులోకి వచ్చిన అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రాల పరిస్థితి దారుణం. కుళ్ళిన అల్లం, వెల్లుల్లికి రంగులు, రసాయనాలు కలిపి ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో హోటళ్లకు సరఫరా చేస్తున్నారు. ఇలాంటి పదార్థాలను వాడటం వల్ల హోటల్ ఆహారం రుచికరంగా ఉన్నట్లు అనిపించినా, అది లోలోపల అవయవాలను చిత్తు చేస్తోంది. కల్తీ ఆహారం అనేది కేవలం ఒక వ్యక్తిగత సమస్య కాదు, ఇది దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రజారోగ్య



సంక్షోభం. కల్తీ వల్ల కలిగే నష్టాలు తక్షణమే బయటపడవు. కానీ దీర్ఘకాలంలో అవి ప్రాణాంతకమవుతాయి. కేన్సర్ ముప్పు: వైద్య నిపుణుల నివేదికల ప్రకారం, దేశంలో నమోదవుతున్న కేన్సర్ కేసుల్లో సుమారు 53% ఆహారపు అలవాటు, కల్తీ ఆహారం వల్లే సంభవిస్తున్నాయి. ఆహారంలో కలిపే కృత్రిమ రంగులు కార్సినోజెనిక్‌గా మారుతున్నాయి. కలుషిత నీరు, కల్తీ పాలు, నాణ్యత లేని నూనెల వల్ల కాలేయం, మూత్రపిండాలు దెబ్బతింటున్నాయి. చిన్న వయస్సులోనే గుండెపోటులు రావడం వెనుక కల్తీ నూనెల ప్రభావం ఎంత ఉందో విశ్లేషించాల్సిన అవసరం ఉంది. పాలలో కలిపే ఆక్సిటోసిన్ వంటి హార్మోన్ల వల్ల పిల్లల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతోంది. నిఘా వైఫల్యం ప్రశ్నలపై ఉక్కుపాదం ఆహార భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించాల్సిన 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా', రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్యశాఖలు క్షేత్రస్థాయిలో విఫలమవుతున్నాయని చెప్పక తప్పదు. తనిఖీలు కేవలం పండుగ సీజన్లకు లేదా ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే పరిమితం కాకూడదు. మరోవైపు, సోషల్ మీడియా యుగంలో ప్రజలు చైతన్యవంతులవు తున్నారు. ఆహార నాణ్యతను ప్రశ్నించే వారిపై రివర్స్ కేసులు నమోదు చేయడం లేదా వారిని వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధం. ప్రశ్నించే గొంతును నొక్కేయడం వల్ల సమస్య పరిష్కారం కాదు, అది మరింత విస్తరిస్తుంది. ప్రభుత్వాలు పారదర్శకతను పెంచాలి. తనిఖీ వివరాలను, కల్తీకి పాల్పడే సంస్థల పేర్లను బహిరంగ పరచాలి. ప్రభుత్వం కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, కల్తీకి పాల్పడే వారిని సామాజిక నేరగాళ్లుగా పరిగణించి కఠిన శిక్షలు అమలు చేయాలి. ఆహార కల్తీకి పాల్పడే వారికి జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడేలా చట్టాలను సవరించాలి. హోటళ్లు, తయారీ కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిరంతర ప్రక్రియగా మారాలి. డిజిటల్ ట్రాకింగ్ ద్వారా ఆహార పదార్థాల మూలాలను గుర్తించే వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రతి జిల్లా కేంద్రంలో అత్యాధునిక ఆహార పరీక్షా ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలి. సామాన్య ప్రజలు కూడా అతి తక్కువ ధరకే తమ ఆహారాన్ని పరీక్షించుకునే సౌలభ్యం కల్పించాలి. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా, ప్రజల్లో చైతన్యం లేనిదే మార్పు రాదు. ఏదైనా వస్తువు కొనే ముందు ఎక్స్‌పైరీ డేట్, తయారీదారు వివరాలు, ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లోగోను తప్పనిసరిగా చూడాలి. వీలైనంత వరకు ప్రాసెస్ చేసిన ఆహారం కాకుండా ప్రకృతి సిద్ధమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి. బయట ఆహారం తీసుకునేటప్పుడు కేవలం పేరు ప్రఖ్యాతులు కాకుండా, అక్కడ పాటించే పరిశుభ్రతను కూడా గమనించాలి. నాణ్యత లేని వస్తువును చూసినప్పుడు మౌనంగా ఉండకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం బాధ్యతగా భావించాలి. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆ భాగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. వ్యాపారులు లాభాల వేటలో ప్రాణాలను బలితీసుకోవడం ఆపాలి. ప్రభుత్వం తన నిద్రావస్థను వీడి, ఉక్కుపాదంతో కల్తీ మాఫియాను అణచివేయాలి. సమాజం పార్టీ సంస్కృతికి, నిల్వఉంచిన రుచికరమైన విషాలకు దూరంగా ఉండాలి. మనం ఇప్పుడే మేల్కోకపోతే, రేపటి తరం ఒక అనారోగ్యకరమైన సమాజంలో బతకాల్సి వస్తుంది. ఆహార భద్రత అనేది కేవలం ఒక నినాదం కాదు, అది ఒక ప్రాథమిక హక్కు. ఆ హక్కును కాపాడుకోవడానికి పౌర సమాజం సిద్ధం కావాలి.

## మొట్టమొదటి మానవ అంతరిక్ష యాత్రికుడు


1961లో యూరీ గగారిన్ చేపట్టిన తొలి మానవ సహిత అంతరిక్ష విమాన యాత్రకు గుర్తుగా ప్రతి ఏటా ఐరాస నేతృత్వంలో 12 ఏప్రిల్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాన దినోత్సవం"ను 2011 నుంచి ప్రతిష్టాత్మక వేదికలుగా నిర్వహిస్తున్నారు. అంతరిక్ష సాంకేతికత, శాస్త్రీయ ప్రగతి, అంతరిక్ష యాత్రల్లో ఎదురవుతున్న సవాళ్లు, అంతరిక్ష యాత్రల్లో మానవులను వివిధ గ్రహాలు, ఉపగ్రహాలకు పంపించి పరిశోధనలు జరపడం, మానవాళి అంతరిక్ష రహస్యాల శోధనలు, గత కొన్ని దశాబ్దాలుగా వాయువేగంతో కొనసాగుతున్నది. మానవ సహిత అంతరిక్ష యాత్రల ద్వారా మానవాళి శ్రేయస్సు, సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడం జరుగుతున్నది. 12 ఏప్రిల్ 1961 రోజున సోవియట్ యూనియన్ వ్యోమగామి యూరీ గగారిన్ 'వేస్టోక్ 1" అంతరిక్ష నౌకలో భూమి చుట్టూ ప్రదక్షిణ చేసిన తొలి వ్యక్తిగా అంతరిక్ష చరిత్రను సృష్టించారు. ఈ చారిత్రాత్మక యాత్ర యావత్ మానవాళి ప్రయోజనం కోసం అంతరిక్ష పరిశోధనకు మార్గం సుగమం చేసింది. శాంతియుత ప్రయోజనాలు, అంతరిక్ష అన్వేషణలతో పొందిన ప్రయోజనాలను ప్రపంచ మానవాళికి విస్తరించడానికి ఈ వేదికలు ఉపయుక్తం అవుతున్నాయి. 1957 అక్టోబర్ 04న మానవుడు తయారు చేసిన భూమి ఉపగ్రహం స్పుత్నిక్-1 అంతరిక్షంలోకి ప్రయోగించబడింది. ఆ తర్వాత 12 ఏప్రిల్ 1961న యూరిగగారిన్ మొదటిసారి భూమి చుట్టు పరిభ్రమించిన వ్యక్తిగా అంతరిక్ష చరిత్ర పుటల్లో శాశ్వత చోటు దక్కించుకొని, రాబోయే తరాలకు ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 16 జూన్ 1963న వాలెంటీనా టెరెస్కోవా భూమి చుట్టు పరిశ్రమించిన తొలి మహిళా వ్యోమగామిగా నిలిచింది. 1975 జూలై 17 రోజున అపోలో, సోయుజ్ అంతరిక్ష నౌకలు అనుసంధానం కావడం, ఇది అంతరిక్షంలో మొట్టమొదటి అంతర్జాతీయ మానవ సహిత యాత్ర కావడం లాంటి అద్వితీయ విజయాలను మననం చేసుకోవడానికి ఒక ఉత్తమ వేదికగా నిలుస్తున్నది. అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాన దినోత్సవం వేదికగా అంతరిక్ష సంబంధ ఫోటో ప్రదర్శనలు, అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞాన పరిచయాలు, అంచరిక్ష ప్రయోజనాలను అవగాహన పర్చడం, యువతను అంతరిక్ష శాస్త్రసాంకేతిక రంగాల వైపు ఆకర్షించడం, అంతరిక్ష అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించడం, స్మారక తపాళా బిల్లలను విడుదల చేయడం లాంటి కార్యక్రమాలు జరుపవచ్చు.

# హమాలీలకు కూలీ రేట్లు పెంచాలి

హోల్సేల్ వ్యాపారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

అగ్ని ధార న్యూస్, (రామగుండం):


కూరగాయల మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచకుండా హోల్సేల్ వ్యాపారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏఐటియుసి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సమ్మక్క--సారలమ్మ జాతర ప్రాంగణంలో నిర్వహించిన హమాలీ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశంలో ఈ అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షుడు ఎం.ఎ. గౌస్ మాట్లాడుతూ, కూలీ రేట్ల పెంపుపై పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా హోల్సేల్ వ్యాపారులు స్పందించలేదని విమర్శించారు. గత నాలుగేళ్లుగా కూలీ రేట్లు పెరగకపోవడంతో హమాలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రస్తుతం అమలులో ఉన్న కూలీ రేట్లు నిత్యావసర ఖర్చులు, ఇంటి అద్దెలు, పిల్లల విద్య ఖర్చులకు సరిపోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు కూడా వినతిపత్రం సమర్పించినప్పటికీ, రెండు మూడు సార్లు చర్చలు జరిగినా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.హమాలీ కార్మికుల శ్రమను దోపిడి చేస్తూ వ్యాపారులు భారీ లాభాలు ఆర్జిస్తున్నారని ఆరోపించిన ఆయన, వెంటనే కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, గాలిపెల్లి సతీష్, జానీ మియా, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో కల్వకుర్తి విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో 3 వ ర్యాంక్

విద్యార్థినీ అభినందించిన ప్రిన్సిపాల్ సదానందం గౌడ్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కు చెందిన ఇంటర్ విద్యార్థిని అయిల్ రిషిత ఇంటర్ పరీక్షా ఫలితాల్లో 479 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 3 వ ర్యాంక్ సాధించి తన ప్రతిభ ను చాటింది.హైదరాబాద్ అశోక్ నగర్ లోని ప్రజ్ఞా ఐఎఎస్ అకాడమీలో ఎచ్ ఈ సి మొదటి సంవత్సరం చదువుతున్న రిషిత సివిల్స్ సాధనే లక్ష్యంగా ముందుకు దూసుకుపోతుంది. గత 5 సంవత్సరాల నుండి హైస్కూల్ క్లాస్ లో తానే ఫస్టు ర్యాంకింగులతో ఉంది.గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో ర్యాంక్ సాధించింది.ఇప్పుడు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటింది.ఈ సందర్భంగా క్రమశిక్షణ , పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన ప్రకారం చదువుకొని స్టేట్ 3 వ ర్యాంక్ సాధించిన రిషిత ప్రతిభను చూసి తల్లిదండ్రులు లెక్చరర్ సదానందం గౌడు ,భాగ్య ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ పోచమ్మ మాత అమ్మ వారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి



విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొని,అమ్మవారి దర్శనం చేసుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, అనంతరంమాట్లాడుతూ.పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు రాజు, ఆంజనేయులు, శ్రీశైలం, రమేశ్, సురేష్, కృష్ణయ్య, పరశరాములు తదితరులు పాల్గొన్నారు.

## అమనగల్ మాజీ మార్కేట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

అమనగల్ మాజీ మార్కేట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ దశరత్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రాంనుంతల సర్పంచ్ శ్రీను నాయక్ రాఘయిపల్లి ఉప్ప సర్పంచ్ మెండె కొండల్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బర్కం గణేష్, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో సీఎం తో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



అగ్ని ధార న్యూస్ ,(దౌల్తాబాద్):

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ గారి వివాహ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పనికెల లాలయ్యను పరామర్శించిన దార మధు



అగ్నిధార న్యూస్, (కాల్వశ్రీరాంపూర్):

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామానికి చెందిన మాల సంఘం మాజీ అధ్యక్షుడు పనికెల లాలయ్యను టీఈపీఏ (తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్) వ్యవస్థాపకుడు దార మధు పరామర్శించారు.ఇటీవల ఆరోగ్య సమస్యల కారణంగా లాలయ్యకు శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న దార మధు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకుడు చీదురు నరేందర్, మాజీ అధ్యక్షుడు కూతురు రాజేందర్, సభ్యులు దార రవి, మామిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## టీసీఎస్‌లో కొలువుల జాతర..

## ఈ ఏడాది 25,000 మందికి అవకాశం

ప్రస్తుతం ఐటీ రంగంలో ఉద్యోగాల కోత కొనసాగుతోంది. అనేక సంస్థలు వేలాది మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. అయితే, టీసీఎస్ మాత్రం ఉద్యోగుల్ని నియమించుకునే పనిలో ఉంది. ఐటీ సేవలు అందిస్తున్న ఇండియన్ కంపెనీ టీసీఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్). 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఈ సంస్థ 25,000 మంది ఫ్రెషర్స్‌కు అవకాశం కల్పించనుంది.

## హరీష్ రావు బ్లాక్ మెయిల్ చేయడం సరికాదు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు రాష్ట్రంలో బ్లాక్ మెయిల్ రాజకీయం చేస్తున్నారని తలకొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పొంగులేటి కుటుంబంపైన మంత్రులపై ప్రభుత్వ పై ఆధారం లేకుండా మాట్లాడుతున్నాడు.అని ఆయన అన్నారు పొంగులేటి కానీ, ఆయన కుటుంబానికి సంబంధం లేని కంపెనీలను హరీష్‌రావు అంటగడుతున్నాడు.శిల్పా ఇన్ఫ్రాటెక్ కంపెనీలో పొంగులేటి లేదా ఆయన కొడుకు డైరెక్టర్లుగా లేరు.ఏక్యూ అండ్ ఏఎం బిల్డర్స్ , క్రిస్టల్ మ్యాన్‌క్షన్‌తో కూడా పొంగులేటికి సంబంధం లేదుఆంధ్రా, తెలంగాణ పారిశ్రామికవేత్తలను ఉద్యమ సమయంలో బ్లాక్ మెయిల్ చేసిన చరిత్ర హరీష్ రావుది.సొంత మామను బ్లాక్ మెయిల్ చేసి ఇరిగేషన్ మంత్రి అయ్యాడు. తమ సీక్రెట్ ఫైల్స్ నుంచి తప్పించుకోవడానికి హరీష్ రావు బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు కవిత కూడా నెమ్మదిగా రూపాంతరం చెంది బీఆర్ఎస్ వైపు వెళ్తుంది.అని డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు తండ్రిని మళ్లీ మంచి చేసుకోవడానికి కవిత ప్రయత్నాలు చేస్తోంది.అనేక కంపెనీలను కెటిఆర్, హరీష్‌రావులు బ్లాక్ మెయిల్ చేశారు.మామ ఫాంహౌస్ నుంచి రాడు, బామ్మర్థి ఊర్లో లేడు, కవిత పార్టీలో లేదు అందుకే హరీష్ రావు రెచ్చిపోతున్నాడు.అన్నారు.2029 వరకు బిఆర్ఎస్‌లోనే ఉంటానని చెప్పే దమ్ము హరీష్ రావుకు ఉందా..2014 నుంచి 2026 వరకు భూముల కేటాయింపులు, బదలాయింపులపైన విచారణకు ప్రభుత్వం సిద్ధం బీఆర్ఎస్ నాయకులు సిద్ధమా అని మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు

## ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఆమనగల్ మండలం, శంకర్ కొండ తండాలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, సర్పంచ్ మండ్లి రాములు మాతృమూర్తి ప్రథమ వర్ధంతి గ్రామంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అక్కడ ఏర్పాటు చేసిన కీ.శే.జంగమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం మండ్లి రాములు కి వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో. సర్పంచ్ లు రమేశ్ నాయక్, కళ్యాణ్ నాయక్,మాజీ సర్పంచ్ లు అమర్ సింగ్,పాండు నాయక్,రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు కాలే మల్లయ్య, రాజ్య నాయక్, సురేష్, దేవీలాల్, చంద్రూ నాయక్,లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన ప్రవీణ్ విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల టీమ్ సభ్యులు అనిల్ దాదామోని, ఆడెపు అశోక్,వార్డు సభ్యులు లోకేష్ ,పర్వతాలు, ఎనమల వెంకటయ్య, పరమేష్, బైరాపురం తిరుపతయ్య , శివ, కుర్మయ్య, కృష్ణ, ప్రవీణ్ ,ఉడుతల భీమయ్య,వసంత మహేష్, బీఆర్ ఎస్ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాకారం అందిస్తా



పోచమ్మ విగ్రహ ప్రతిష్ట పాల్గొన్న ఉప్పల వెంకటేష్


అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామ దేవత పోచమ్మ నూతన దేవాలయ నిర్మాణంతో పాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాలలో ఉన్న పురాతన ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాకారం అందిస్త అన్నారు.పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలు చల్లంగా ఉండాలని అమ్మ వారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాశ్ బీ ఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి మున్సిపల్ అధ్యక్షులు బావండ్ల మధు గారు, గోపాల్ నాయక్ ,జోతయ్య, దారమోని గణేష్,మున్నా నాయక్, దాచేపల్లి శ్రీనివాసులు, గంధం కిరణ్ ప్రసాద్, శేఖర్ గౌడ్, అనిల్, కంటం రవి,పూరి రమేష్,బుచ్చిబాబు, వంశీ,కృష్ణ,పవన్, దేవయ్య,కృష్ణ, మాణిక్యం,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## వివాహాది శుభకార్యాలలోపాల్గొని వధూవరులను ఆశీర్వదించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)






కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు వివాహా శుభకార్యాలలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కడ్తల్ గ్రామానికి చెందిన కాలే చెన్నయ్య కుమారుడి వివాహా వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు,అనంతరం. తలకొండపల్లి మండలం బల్చులపల్లి తండా పాత్లావత్ లక్ష్మణ్ నాయక్ వివాహా వేడుకలో పాల్గొన్నారు.అలాగే చారకొండ మండలం జేపల్లి గ్రామంలో వంకేశ్వరం రాజయ్య కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు,తదుపరి.వెల్దండ మండలం నాగరావుపల్లి తండా ఇస్లావత్ మల్లేష్ నాయక్ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు, అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ తండాలో జర్పుల రవి నాయక్ కుమారుడి రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాలలో.సర్పంచ్ లు దాస్ నాయక్,రమేష్ నాయక్,కళ్యాణ్ నాయక్,అశోక్ నాయక్,మాజీ ఎంపిటీసీ నాగులు నాయక్, మాజీ సర్పంచ్ లు శంకర్, బాలరాజ్, శ్రీరాములు,నరేందర్ గౌడ్,శంకర్ నాయక్,లతో పాటు సీనియర్ నాయకులు సిరాజ్, పోతుగంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇంటి నిర్మాణానికి నోటీస్ జారీ చేసిన సర్పంచ్ కార్యదర్శి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండ పల్లి మండలం లోని చీపునుంతల గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి యజమానికి సర్పంచ్ గుజ్జులా లక్ష్మమ్మ పంచాయతీ కార్యదర్శి తో కలిసి నోటీసు జారీ చేయడం జరిగింది తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం - 2018 లోని సెక్షన్ 113,114 మరియు ప్రభుత్వ ఉత్తర్వు నెశీ:67(పి ఆర్ ఒఆర్ డి ) ప్రకారం బిల్డింగ్ రూల్ నియమాలకు విరుద్ధంముగా ఇల్లు నిర్మాణం చేపట్టడంలో నిబంధనలు ఉల్లంగించినచో అట్టి అక్రమ నిర్మాణన్ని తొలగించడానికి నోటీసు జారీచేసే హక్కు గ్రామ పంచాయతికి కలదు అని సర్పంచ్ అన్నారు.మరియు పంచాయతీ రాజ్ చట్టం -2018 ప్రకారం అట్టి అక్రమ నిర్మాణం తొలగించి జరిమానా విధించబడును మరియు అక్రమ నిర్మాణము తొలగించుటకు అయ్యే ఖర్చు కూడా వసులు చేసే హక్కు గ్రామ పంచాయతికి గలదు.ఇట్టి విషయంలో సుమారు 20 రోజుల క్రితమే గ్రామ సర్పంచ్ గా నేనూ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మరియు కొంత మంది గ్రామ పెద్ద మనుషులు... ఇల్లు పహరి గోడ కోసం పునాది తీసినప్పుడ్డే ఇంటి యజమానురాలుకు.రోడ్డుకు అవుత్తున్నది కొంచం సెట్ బ్యాక్ చేసుకొని నిర్మాణం చేయండి అని తెలపడం జరిగింది. యజమానురాలు సరే మంచిది అని చెప్పారు. కానీ 10 రోజుల తరువాత పునాది నీశీపేటప్పుడ్డు కూడా మరల మేము వెళ్లి చెప్పడం జరిగింది. మా మాటలు పెడచేవిన పెట్టడం జరిగింది. చుట్టూ ప్రక్కల ఇండ్లవారు ఇట్టి అక్రమ నిర్మాణం చేస్తూ కబ్జా చేస్తున్నారని గ్రామ పంచాయతికి పిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణం నిలుపుదల చేయమనిపం చాయతీ రాజ్ చట్టం -2018 ప్రకారం నోటిస్ ఇచ్చాము యజమానురాలు నోటీసుతీసుకోలేదు,తిరస్కరించారు. తేదీ.08-04-2026 రోజున రోడ్డుకు అతి దగ్గరగా 9 మంది లేబర్ ను పెట్టి ప్రహరీ గోడ నిర్మాణం చెసేటప్పుడు పనిజరిగే సమయంలో యజమానురాలుతో, పనివారితోనూ అక్రమ నిర్మాణ నిలుపుదల నోటీసు ఇంటికీ గ్రామ సెక్రటరీ, సర్పంచ్, కలిసి సిబ్బందితో ప్రహరీ గోడకు అంటించడంతో మరల యజమానురాలు తొలగించారు. ఏమిచేస్తారో చేయండి. నేను పని ఆపను అని యజమానురాలు తిట్టడం జరిగింది. కావున ఇట్టి విషయంలో గ్రామ పంచాయతీ రికార్డ్స్, అన్ని ఆధారాలను ఉన్నతి అధికారుల దృష్టికి తీసుకుపోయి, వారి సూచనల మేరకు స్థానిక పోలీస్ వారికీ తెలియజేసి పంచాయతీ రాజ్ చట్టం -2018 ప్రకారం ప్రహరీ గోడను కూల్చివేయడం జరిగింది. కావున నిబంధనలను అతిక్రమించి ఎవరైనా అక్రమ నిర్మానాలు చేపడితే చట్ట పరమైన చర్యలు తీసుకోని ముందుకుపోతాం. అదేవిధంగా ఎవరైనా రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమార్కులకు అండగా ఉంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే. గ్రామ ప్రజలు అన్ని గమనించి తగిన సమయంలో బుద్ధిచెప్తారు అని కోరుతున్నాను. గ్రామ అభివృద్ధి, ప్రజల ప్రయోజనాలనే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని ఎలాంటి వ్యక్తి ఉద్దేశ్యలు లేవని





గ్రామ ప్రజలకు, నాయకులకు, అధికారులకు అందరు గమనించ గలరని కోరారు.

# ఇంటర్ తర్వాత ఏ దారి? -- విద్యార్థుల భవిష్యత్తుకు సరైన మార్గదర్శకం

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**



ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాక ప్రతి విద్యార్థి జీవితంలో ఒక కీలక మలుపు ప్రారంభమవుతుంది. ఈ దశలో తీసుకునే నిర్ణయాలు వారి భవిష్యత్తును నిర్మిస్తాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి సరైన మార్గాన్ని ఎంచుకోవడం అత్యంత అవసరం. ప్రస్తుతం చాలామంది విద్యార్థులు "డిగ్రీ చేయాలా? డిప్లమా చేయాలా? లేక వెంటనే ఉద్యోగం వైపు అడుగులు వేయాలా?" అనే సందిగ్ధంలో ఉంటున్నారు. ఈ సందేహాలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. సబ్జెక్టు పటిమ, నిర్ణయానికి పునాదివిద్యార్థి ఏ సబ్జెక్టులో బలంగా ఉన్నాడో తెలుసుకోవడం చాలా ముఖ్యమైనది. మ్యాథ్స్, సైన్స్ లో ఆసక్తి ఉన్నవారు ఇంజినీరింగ్, టెక్నికల్ కోర్సులు వైపు వెళ్లవచ్చు. బయాలజీ లో పటిమ ఉంటే మెడికల్, ఫార్మసీ, నర్సింగ్ రంగాలు మంచి అవకాశాలు కలిగిస్తాయి,ఆర్ట్స్, కామర్స్ లో ఆసక్తి ఉన్నవారు డిగ్రీ, సివిల్స్, బ్యాంకింగ్ వంటి రంగాల్లో ఎదగవచ్చు.ఆర్థిక పరిస్థితి ప్రాధాన్య అంశం ప్రతి కుటుంబం పరిస్థితి వేరు. ఖర్చులు భరించే సామర్థ్యం ఆధారంగా కోర్సు ఎంపిక అవసరం,తక్కువ ఖర్చుతో త్వరగా ఉద్యోగం పొందాలనుకునేవారికి డిప్లమా కోర్సులు మంచి ఎంపిక ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారు దీర్ఘకాలిక కోర్సులు (డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సులు) ఎంచుకోవచ్చు, ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అవకాశాలనువినియోగించుకోవాలి

**డిప్లమా జం డిగ్రీ -- ఏది ఎంచుక్గోవాలి?**

డిప్లమా త్వరగా ఉద్యోగ అవకాశాలు, టెక్నికల్ నైపుణ్యాలకు వంటి అవకాశాలు ఉంటాయి. డిగ్రీ చదివే వారికి విస్తృత అవకాశాలు, ఉన్నత చదువులకు మార్గం, ప్రభుత్వ ఉద్యోగాలకు ఎక్కువ అవకాశాలు.

**త్వరగా ఉద్యోగం -- సరైన దారి?**

కొంతమంది విద్యార్థులు కుటుంబ పరిస్థితుల వల్ల త్వరగా సంపాదించాలనుకుంటారు.

ఇలాంటి వారుపోలీస్, ఆర్మీ, రైల్వే, గ్రూప్ ఉద్యోగాల కోసం ప్రిపరేషన్ ప్రారంభించవచ్చు.

స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు చేసి స్వయం ఉపాధి వైపు అడుగులు వేయవచ్చు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర,విద్యార్థులపై ఒత్తిడి చేయకుండా, వారి ఆసక్తిని గుర్తించి మార్గనిర్దేశనం చేయాలి. వారిలో నమ్మకం పెంచడం, సరైన సమాచారాన్ని ఇవ్వడం కీలకం. సమగ్ర సూచన,విద్యార్థి తన ఆసక్తి, ప్రతిభ, కుటుంబ పరిస్థితులను సమన్వయం చేసుకుని నిర్ణయం తీసుకోవాలి. ఒక నిర్ణయం జీవితాన్ని మార్చగలదు. అందుకే తొందరపాటు కాకుండా ఆలోచించి ముందడుగు వేయాలి.భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది కావున సరైన దారిని ఎంచుకోండి ఇక మీ వంతే.

**గంగవరం రామకృష్ణారెడ్డి**
**(సీనియర్ జర్నలిస్ట్)**

# హిందూ ఐక్యతా చైతన్యానికి బాసట

**మహా హిందూ సమ్మేళనానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి రూ.10,564/- విరాళం**

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా, హిందూ సమాజంలో ఆత్మగౌరవాన్ని, ఐక్యతా భావాన్ని పునఃప్రతిష్ఠించే లక్ష్యంతో ఈ నెల 14వ తేదీన కమాన్పూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'మహా హిందూ సమ్మేళనం' విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సుందరం ఫౌండేషన్ తన సంపూర్ణ మద్దతును ప్రకటించింది.

ఈ మహత్కార్యంలో భాగస్వామ్యం అవుతూ, హిందూ ఉత్సవ సమితి కమాన్పూర్ ఉప మండల అధ్యక్షులు శ్రీ ముకుంద రాజన్న గారికి, సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ బోనాల వెంకటస్వామి సహకారంతో, ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ బోనాల మల్లయ్య గారు రూ.10,564/- (పది వేల ఐదు వందల అరవై నాలుగు రూపాయలు) విరాళాన్ని అందజేసి తమ ధార్మిక నిబద్ధతను చాటిచెప్పారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మాజీ ఎంపీటీసీ శ్రీ బోనాల వెంకటస్వామి మాట్లాడుతూ... ధర్మో రక్షతి రక్షితః - ధర్మాన్ని మనం కాపాడితే, ఆ ధర్మమే మనల్ని కాపాడుతుంది. ఈ హిందూ సమ్మేళనం కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ఒక శంఖారావం. నిద్రాణమైన హిందూ శక్తిని జాగృతం చేసే మహా యజ్ఞం. ఇది సమ్మేళనం కాదు, సంఘటిత శక్తి ప్రదర్శన. ధర్మం కోసం, దేశం కోసం ప్రతి హిందూ బంధువు కుటుంబ సమేతంగా తరలిరావాలి. మన ఐక్యతే మన ఆయుధం. మన పూర్వీకులు అందించిన వారసత్వాన్ని, సనాతన ధర్మ కీర్తి కిరీటాన్ని భావితరాలకు అందించే బాధ్యత మనందరిదీ" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ముకుంద రాజన్న, కోశాధికారి తణుకు సుధాకర్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కన్నూరి నగేష్, కార్యదర్శి చిప్పకుర్తి



అరవింద్ తదితర ధర్మాభిమానులు పాల్గొని కార్యక్రమ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నంచర్ల విద్యార్థిని ఐయెషా మహీన్ ప్రతిభ -- 989 మార్కులతో గ్రామానికి గౌరవం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్: ఏప్రిల్ 12:**



మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం విద్యార్థిని ఐయెషా మహీన్ తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో మొత్తం 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చింది.ఆమె తండ్రి అంజద్ పాషా సాధారణ కుటుంబానికి చెందినప్పటికీ, కష్టపడి చదివిన ఐయెషా ఈ ఫలితంతో గ్రామ ప్రజల ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్థానిక నాయకులు, స్నేహితులు ఐయెషా మహీన్‌ను మరియు ఆమె తల్లిదండ్రులను అభినందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఐయెషా సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ఆమె నిరూపించిందని పేర్కొన్నారు.

# ఆదివారం సెలవు వెనుక పోరాట గాథను గుర్తించాలి

**డా. మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్):**

ప్రతి వారం మనం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే ఆదివారం సెలవు సాధారణంగా వచ్చిన సౌకర్యం కాదని, అది కార్మికుల దీర్ఘకాల పోరాట ఫలితమని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు.19వ శతాబ్దం చివర్లో బ్రిటీష్ పాలనలో కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండేదని ఆయన గుర్తుచేశారు. వారంలో ఏడు రోజులూ విశ్రాంతి లేకుండా, ఉదయం నుంచి రాత్రి వరకు కఠిన పరిస్థితుల్లో పని చేయాల్సి వచ్చేదని వివరించారు. ఈ నేపథ్యంలో భారత కార్మిక ఉద్యమ పితామహుడు నారాయణ మేఘాజీ లోఖండే కార్మికుల హక్కుల కోసం చారిత్రక పోరాటాన్ని ప్రారంభించారని తెలిపారు.కార్మికులు వారానికి ఒకరోజు విశ్రాంతి తీసుకునే హక్కు కల్పించాలని లోఖండే డిమాండ్ చేస్తూ బ్రిటీష్ ప్రభుత్వంపై నిరంతర పోరాటం సాగించారని, దాదాపు ఏడు సంవత్సరాల పాటు కొనసాగిన ఈ ఉద్యమం ఫలితంగా 1890 జూన్ 10న ప్రతి ఆదివారం వేతనంతో కూడిన సెలవు ప్రకటించబడిందని ఆయన పేర్కొన్నారు.ఆదివారం సెలవు కేవలం విశ్రాంతి రోజు మాత్రమే కాకుండా, కార్మిక హక్కుల సాధనలో ఒక చారిత్రక మైలురాయిగా గుర్తించాలన్నారు. నేటి తరం ఈ చరిత్రను తెలుసుకొని కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.కార్మిక హక్కులు సాధించడానికి గతంలో జరిగిన పోరాటాలను స్మరించుకోవడం ద్వారా సమానత్వ సమాజ నిర్మాణానికి మరింత బలపడతామని డా. మార్షల్ దుర్గం నగేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అక్రమ దందా ఆగేదెటా

**రంగంలోకి దిగిన సర్పంచ్ పాలకవర్గం.**
**అధికారుల కళ్ళు గప్పిన అక్రమార్కులు.**
**టిప్పర్ అద్దాలు ధ్వంసం చేసిన గ్రామ ప్రజలు.**
**అనుమతులు గోరంత అక్రమాలు కొండంత.**
**అనుమతులకు మించి తీసిన మట్టిపై పెనాల్టీ వేయాలి.**
**అధికార యంత్రాంగం స్పందించకుంటే సహజ సంపద కరువవుతుంది.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి క్రైమ్**

పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామంలో సర్వేనెంబర్ 390( అనుమతులు తీసుకున్న వ్యక్తి గట్ల విజయకుమార్ రెడ్డి) ( మట్టి తరలించే వ్యక్తి రామ్ రెడ్డి ? )లో మట్టి తవ్వకాల కోసం అనుమతులు తీసుకున్నారు. నిబంధన ప్రకారం సక్రమంగా తీసుకోవలసిన మట్టిని, అక్రమ దందాగా మార్చి అక్రమార్కులు సహజ సంపదను కొల్లగొడుతున్నారు. 18.08.2023 నుండి 17.8.2028 వరకు అనుమతులు ఉన్నాయి. అక్రమ మట్టి దందా గ్రహించి

తవ్వకాలను నియంత్రించే క్రమంలో పలుమార్లు సర్పంచ్ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు మట్టి తవ్వకాల వద్దకు వెళ్లి అడగగా, మాకు అనుమతులు ఉన్నాయంటూ బుకాయిస్తూ, నిరంతరం తవ్వకాలు జరుపుతున్నారు. ఇక్కడ గ్రహించాల్సిన విషయం ఏంటంటే అనుమతులు ఉన్నాయి, లీజు టైం ఉన్నది, కానీ మట్టి తవ్వకాలకు 390 సర్వే నెంబర్లో తీసుకున్నా అనుమతులు 33010 మెట్రిక్ టన్నులు, తవ్వింది మాత్రం అనుమతులకు మించి 45441 మెట్రిక్ టన్నులు. అనుమతి



తీసుకున్న సర్వే నెంబర్ లోనే అక్రమ తంతు ఇది అయితే...

పక్కనే ఉన్న మరో సర్వే సర్వేనెంబర్ లో మైనింగ్ అధికారుల ఎలాంటి అనుమతి లేకుండా తీసిన అక్రమ మట్టి 116080.5 మెట్రిక్ టన్నులుగా తెలుస్తుంది. ఇదే విషయమై

గ్రామపంచాయతీ సర్పంచ్ రాజయ్య సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈరోజు ఆదివారం కావడం అధికారులు లేకపోవడం ఆసరా తీసుకొని మరో మారు అక్రమార్కులు గుట్టను చెరిపే కార్యక్రమం పెట్టుకున్నారు. గమనించిన తురకల మద్దికుంట సర్పంచ్ గ్రామ పాలకవర్గం ప్రజలు టిప్పర్లను నడిరోడ్డు పైన నిలిపివేశారు. ఇప్పటికైనా అధికారులు తురకల మద్దికుంట గ్రామంలో జరుగుతున్న మట్టి దందాపై దృష్టి సారించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# అంబేద్కర్ జయంతి ర్యాలీకి ఆహ్వానం

**సమానత్వం, న్యాయం కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించే శక్తివంతమైన ర్యాలీలో పాల్గొనాలని సామాజిక సమత వేదిక పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో, అంబేద్కర్ సమానత్వం, న్యాయం, మానవ గౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహానీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ యువత, పెద్దలు, ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.ఈ ర్యాలీ కేవలం సమావేశం మాత్రమే కాకుండా ఒక సామాజిక ఉద్యమమని, న్యాయం కోసం గళమెత్తేందుకు, సమానత్వం, విద్య, సాధికారత పట్ల నిబద్ధతను చాటేందుకు ఇది ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువత ముందుకు వచ్చి సమాజ మార్పుకు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.పెద్దలు తమ అనుభవంతో మార్గదర్శనం చేయాలని, పౌరులు భేదాభిప్రాయాలను పక్కనబెట్టి హక్కుల కోసం ఏకం కావాలని సూచించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలను మరింత బలంగా నిలబెట్టేలా ర్యాలీ సాగాలని ఆకాంక్షించారు.ఈ ర్యాలీ ఈ నెల 13వ తేదీన సాయంత్రం 5 గంటలకు అబ్దుల్ కాలం విగ్రహం, అడ్డగుంటపల్లి చౌరస్తా వద్ద ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.


# అప్పుడు లావణ్య.. ఇప్పుడు మృణాల్.. అల్లు అరవింద్ బ్లెస్సింగ్స్

స్టేజ్‌పై సరదాగా మాట్లాడే టాలీవుడ్ ప్రముఖుల్లో నిర్మాత అల్లు అరవింద్ ఒకరు. సినిమాకు సంబంధించిన ఈవెంట్లలో ఆయన స్పీచ్ ఎప్పుడూ నవ్వించేలా ఉంటుంది. అలాగే టాలెంట్ ఉన్న యువ నటీనటులను ప్రోత్సహించేలా ఆయన మాటలు ఉంటాయి. కొన్ని సందర్భాలలో వాళ్ల ప్రేమ విషయాలను కూడా బయటపెడుతుంటాడు. అయితే ఆయనకు తెలిసి అంటాడో తెలియక అంటాడో తెలియదు కానీ.. ఆయన నోటి నుంచి వచ్చిన మాటలు కొన్నిసార్లు నిజమవుతుంటాయి. ఓ సినిమా ఈవెంట్‌లో లావణ్య త్రిపాఠిని ఉద్దేశిస్తూ..'తెలుగు చక్కగా మాట్లాడుతున్నావు.కాబట్టి ఇక్కడ అబ్బాయినే పెళ్లి చేసుకుంటే బాగుంటుంది' అని దీవించగా..ఆయన మాటలే నిజమై.. వరుణ్ తేజ్‌ని పెళ్లి చేసుకుంది. ఇక తాజాగా ఆయన మరో నటిపై కూడా అలాంటి వ్యాఖ్యలే చేశాడు. సీతారామం ఫేం మృణాల్ ఠాకుర్‌ని కూడా తెలుగు అబ్బాయినే పెళ్లి చేసుకోమని సలహా ఇచ్చాడు. తాజాగా ఆయన అడివి శేష్-మృణాల్ జంటగా నటించిన 'డెకాయిట్' మూవీ సక్సెస్ మీట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మృణాల్ పెళ్లి గురించి ప్రస్తావిస్తూ.. లావణ్య మాదిరే నువ్వు కూడా తెలుగు అబ్బాయినే పెళ్లి చేసుకొని ఇక్కడే సెటిల్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నాడు. 'ఇంతకు ముందు ఒక అమ్మాయిని(లావణ్య త్రిపాఠి) దీవించాను. ఆమె మా వరుణ్ తేజ్ భార్య అయిపోయింది. అలాగే నువ్వు(మృణాల్) కూడా ఇక్కడ అబ్బాయినే పెళ్లి చేసుకోవాలని కోరుకుంటున్నాను. మీరు మాకు(టాలీవుడ్) కావాలి. అందుకే తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకోవాలని కోరుకుంటున్నా' అని అరవింద్ నవ్వుతూ అన్నాడు.



# యోధుడిలా అరవింద్ కృష్ణ

అరవింద్ కృష్ణ, చుంకీ పాండే, అర్చనా శాస్త్రి, ప్రిన్స్, దివి ప్రధాన పాత్రల్లో రాకీ షెర్మాన్ తెరకెక్కిస్తున్న చిత్రం 'కర్మస్థలం'. రాయ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సాయి కార్తిక్ సంగీతాన్ని అందిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ సినిమా నుంచి అరవింద్ కృష్ణ పాత్రకు సంబంధించిన లుక్‌ను, మేకింగ్ వీడియోని షేర్ చేశారు. అరవింద్ కృష్ణ ప్రస్తుతం సూపర్ హీరో పాత్రలతో ఆడియెన్స్‌ను ఆకట్టునేందుకు రెడీ అవుతన్నారు. ఇలాంటి టైంలో ఓ యోధుడిలా 'కర్మస్థలం'లో కనిపించబోతోన్నారు. తాజాగా ఆయన పాత్రకు సంబంధించిన లుక్, మేకింగ్ వీడియోని రిలీజ్ చేశారు. ఇక సెట్‌లోనే అరవింద్ కృష్ణ చేస్తున్న వర్కౌట్స్, రిహార్సల్స్ అన్నీ కూడా ఎంతో నేచురల్‌గా ఉన్నాయి. గుర్రపు స్వారీ కూడా ఈ చిత్రంలో హైలెట్ అయ్యేలా కనిపిస్తుంది. విజువల్స్, బీజీఎం ఈ సినిమాను అదనపు ఆకర్షణ అయ్యేలా ఉంది.



# నవ్వుని నటిస్తూ బతుకుతున్న ప్రతి మగాడి కథ

అడపాదడపా హీరోగా సినిమాలు చేసే తిరువీర్ నుంచి వస్తున్న లేటెస్ట్ మూవీ 'పాపం ప్రతాప్'. గతేడాది డిసెంబరులో 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' చిత్రంతో హిట్ కొట్టిన ఇతడు.. ఇప్పుడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. ఈ శుక్రవారమే థియేటర్లలోకి రానుండగా తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇది ఆకట్టుకునేలా ఉంది. 1998లో గోదావరిలో జరిగే కథగా దీన్ని చూపించారు. ప్రతాప్, బుజ్జమ్మని పెళ్లి చేసుకుంటాడు. కానీ మూడో రోజే ఆమె.. ప్రతాప్‌ని వదిలి వెళ్లిపోతుంది. తర్వాతరోజు పెద్ద మనుషుల దగ్గర పంచాయతీ పెడుతుంది. ఇంతకీ వీళ్లిద్దరి మధ్య ఏం జరిగింది? ప్రతాప్ ఏమైనా చేశాడా? ప్రతాప్‌కే ఏమైనా జరిగిందా అనేదే కాన్సెప్ట్‌లా అనిపిస్తుంది. 'ఒకమ్మాయి ఇల్లు వదిలి వెళ్లిందంటే అబ్బాయి ఏం చేశాడని అడుగుతారు. కానీ ఆ అబ్బాయికి ఏం జరిగిందని ఎవరూ అడగరు' అనే డైలాగ్ ఆసక్తికరంగా అనిపించింది. నవ్వుని నటిస్తూ బతుకుతున్న ప్రతి మగాడి కథ అని చివరో ఓ లైన్ వేశారు.





# 2030 దాకా నేనే నెంబర్‌వన్.. అల్లు అర్జున్ ఆలోచన అదేనా?

స్టార్స్ జీవితంలో ఒక భారీ విజయం దక్కడం సులభమే కావచ్చు... కానీ దానిని నిలబెట్టుకోవడం కొనసాగించడం మాత్రం అంత సులభం కాదు. టాలీవుడ్‌లో ప్రస్తుతం స్టార్ డమ్ అనేది చాలా అస్థిమితంగా మారింది. ఖచ్చితంగా నెంబర్ వన్ హీరో ఎవరు అంటే చెప్పలేని పరిస్థితి నెలకొంది. ప్రేక్షకులు ఒక్కో ఏడాది ఒక్కో హీరో చిత్రానికి పట్టం కడుతుండడంతో నెంబర్లాట దోబూచులాటగా మారుతోంది. ఈ పరిస్థితిలో ప్రస్తుతానికి మాత్రం ఇటు కలెక్షన్స్ పరంగా చూసినా అటు రెమ్యునరేషన్ పరంగా చూసినా, అల్లు అర్జున్ నెం1గా నిలుస్తున్నాడనేది నిర్వివాదం. తాజాగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తన చిత్రం 'రాకా' కోసం ఏకంగా రూ.300 కోట్ల వరకూ రెమ్యునరేషన్ తీసుకుని సమకాలీన హీరోల్లో ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు బన్నీ. ఎవరూ ఊహించని విధంగా అప్పటి వరకూ 5, 6 స్థానంలో ఉన్న స్టైలిష్ స్టార్ కాస్తా ఒక్క ఉదుటున నెం1 ఐకాన్ స్టార్‌గా చేసింది పుష్పరాజ్ పాత్ర. ప్రస్తుతం అల్లు అర్జున్ హవా నడుస్తున్నప్పటికీ ఇది వన్ సినిమా వండర్ అనీ త్వరలోనే మరో టాప్ హీరో నెం1 ఛెయిర్‌ని ఆక్రమిస్తాడని సినీ పండితుల్లో పలువురు భావిస్తున్నారు. మరోవైపు బన్నీ మాత్రం ఈ ఊహాగానాలను పటాపంచలు చేయాలని, తన స్టార్ డమ్‌ని మరింత పెంచే విధంగా పకడ్బందీ ప్రణాళికలు రచిస్తున్నట్టు కనిపిస్తోంది. కనీసం 2030 వరకూ తన ప్లేస్‌ని శాశ్వతం చేసుకునేలా తదుపరి ప్రాజెక్టులను ఆయన జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాడు. పుష్ప తర్వాత అల్లు అర్జున్ ఎంపికలు చూస్తే ఆ విషయం సులభంగా అర్ధమవుతుంది. జవాన్ లాంటి భారీ హిట్ ఇచ్చిన అట్లీని తన తదుపరి సినిమాకు ఎంపిక చేసుకోవడం ద్వారా తన భవిష్యత్తు ప్రయాణం ఎలా ఉండబోతోందో చెప్పకనే చెప్పాడు. ఆ తర్వాత దక్షిణాదిలో భారీ హిట్స్‌కి కేరాఫ్‌గా నిలిచిన లోకేష్ కనగరాజ్, అదే విధంగా మళయాళ పరిశ్రమకు చెందిన బాసిల్ జోసెఫ్‌లను ఐకాన్ స్టార్ జోడీ కట్టడానికి నిర్ణయించుకున్నట్టు సమాచారం. అంతేకాకుండా అల్లు అర్జున్ ప్రశాంత్ నీల్, సందీప్ రెడ్డి వంగా వంటి ప్రముఖ దర్శకులతో సైతం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అందుతున్న సమాచారం ప్రకారం, అతని రాబోయే ప్రాజెక్ట్‌లతో ముడిపడి ఉన్న ఇతర పేర్లలో త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా ఉన్నారు. మొత్తంగా చూస్తే విభిన్నమైన జానర్‌ల మిశ్రమాన్ని అందించడం ద్వారా భారతీయ చిత్రసీమలో తనదైన హవాను ఆయన కొనసాగించాలని ఆలోచిస్తున్నట్టు అర్ధం అవుతుంది.



# యాంకర్ విష్ణుప్రియపై అసభ్య కంటెంట్ ఆరోపణలు..

## ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు...

యాంకర్ విష్ణుప్రియ భీమినేని చుట్టూ సోషల్ మీడియాలో కొత్త వివాదం చెలరేగింది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో అసభ్యకర కంటెంట్‌ను ప్రోత్సహిస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తడంతో, ఏఐఎస్ఎఫ్ నాయకులు పోలీసులను ఆశ్రయించారు. శనివారం విజయవాడలోని సూర్యారావుపేట సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఏఐఎస్ఎఫ్ నేతలు అధికారిక ఫిర్యాదు సమర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సాయికుమార్ నేతృత్వంలో ఈ ఫిర్యాదు ఇచ్చినట్లు సమాచారం.తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అర్ధనగ్న వీడియోలు వీక్షించాలంటే సభ్యత్వ రుసుము చెల్లించాలని విష్ణుప్రియ ప్రచారం చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నేతలు ఆరోపించారు. టెలివిజన్ షోల ద్వారా మంచి గుర్తింపు పొందిన ఒక ప్రజాప్రతినిధి స్థాయి సెలబ్రిటీ, ఇలాంటి కంటెంట్‌ను ప్రోత్సహించడం యువతపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తులు డబ్బు కోసం ఇలాంటి చర్యలకు పాల్పడటం సిగ్గుచేటని ఏఐఎస్ఎఫ్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ తరహా కంటెంట్ వల్ల సమాజంలో నైతిక విలువలు దెబ్బతింటాయని వారు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఏఐఎస్ఎఫ్ నేతలు రెండు ప్రధాన డిమాండ్లు చేశారు. విష్ణుప్రియ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తక్షణమే నిలిపివేయాలి, అలానే ఐటీ చట్టం మరియు సంబంధిత సెక్షన్ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేసిన సమయంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దీపక్, సిద్దు, మనోజ్ సహా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. సమాజంలో ఇలాంటి ధోరణులను సహించబోమని, అవసరమైతే న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. సోషల్ మీడియా కంటెంట్‌పై బాధ్యత, నైతికత అంశాలు మరోసారి చర్చకు వచ్చాయి. ఈ వ్యవహారంపై పోలీసులు ఎలా స్పందిస్తారు? విష్ణుప్రియ నుంచి ఎలాంటి క్లారిటీ వస్తుంది? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# బాక్సాఫీస్ దగ్గర 'డెకాయిట్' దూకుడు.. అడివి శేష్ కెరీర్‌లోనే భారీ ఓపెనింగ్స్



టాలీవుడ్ హీరో అడివి శేష్ నటించిన తాజా చిత్రం డెకాయిట్ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతోంది. విడుదలైన మొదటి రోజునుంచే మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, రెండు రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఈ చిత్రం అడివి శేష్ కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన సినిమాగా నిలవడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా తొలి రెండు రోజుల్లోనే సుమారు రూ.28 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. మొదటి రోజు రూ.15 కోట్లు, రెండో రోజు రూ.13 కోట్లు రాబట్టడం ద్వారా ఈ సినిమా మంచి కలెక్షన్లను కొనసాగిస్తోంది. ఇక హిందీ వెర్షన్ కూడా ఆశించిన దానికంటే మెరుగైన ప్రదర్శన కనబరుస్తోంది. మొదటి రోజు రూ.1.3 కోట్లు వసూలు చేసిన ఈ చిత్రం, రెండో రోజు రూ.1.75 కోట్లకు పెరగడం గమనార్హం. సాధారణంగా రెండో రోజు డ్రాప్ కనిపించే సందర్భాల్లో, ఈ సినిమా మాత్రం గ్రోత్ నమోదు చేయడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అంతేకాదు, విదేశాల్లో కూడా 'డెకాయిట్' మంచి రన్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌లో బలమైన వసూళ్లు సాధిస్తూ, ఇప్పటికే వ1 మిలియన్ మార్క్‌ను దాటడం చిత్ర బృందానికి పెద్ద ప్లస్‌గా మారింది. ఎమోషనల్ ఫీల్ గుడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ఇద్దరి నటన కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా శేష్ తన పాత్రలో చూపిన ఇంటెన్సిటీ, భావోద్వేగాలు సినిమాకు ప్రధాన బలం అయ్యాయి. సినిమా టేకింగ్, మేకింగ్ విలువలు, కథనం అన్నీ కలిసి ఈ చిత్రాన్ని మరింత బలంగా నిలబెట్టాయి. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాతలు సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ నిర్మించారు. మంచి కంటెంట్‌తో పాటు బలమైన ప్రెజెంటేషన్‌తో వచ్చిన 'డెకాయిట్' సినిమా బాక్సాఫీస్ వద్ద మరో హిట్‌గా నిలిచే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సినిమాకి పోటీగా శర్వానంద్ బైకర్ చిత్రం కూడా విడుదల కాగా, ఈ మూవీ కూడా పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com